
నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
ఆదివారం
31-12-2023
పేజీలు6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



## ఎంపీ ఎంవీవీ కారణంగానే
# నా రాజకీయ భవిష్యత్ మటాష్!

- వచ్చే ఎన్నికల్లో ఆయన్ను ఓడించడమే నా ధ్యేయం
- రాజకీయాల కోసం 60 ఎకరాలు, 10 స్థలాలు అమ్మేసుకున్నా
- ఏయూ మాజీ వీసీ ప్రసాద్‌రెడ్డి వైసీపీని శాసిస్తున్నారు-
- నోరు విప్పిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



**విశాఖపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్** :నా రాజకీయ భవిష్యత్ నాశనం కావడానికి వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కారణమని ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఆయన్ను ఓడించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. తనకు ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగాలని ఉందని.. అందుకే తాను వైసీపీ నుంచి జనసేనలో చేరానని వెల్లడించారు. ఇటీవల జనసేనలో చేరిన ఆయన శనివారం ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తాను రాజకీయాల కోసం 60 ఎకరాల భూమి, 10 సైట్లు అమ్ముకున్నానని..తన రాజకీయ భవిష్యత్ నాశనం కావడానికి వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కారణమంటూ ఆరోపించారు. రాజకీయాల్లో ఆయన అంతు చూడటమే తన తక్షణ కర్తవ్యంగా చెప్పుకున్నారు. రాజకీయ క్షోభ ఎలా ఉంటుందో నేను కూడా చూపిస్తానని సవాల్ విసిరారు. పార్టీ మారేందుకు 10 మంది ఎమ్మెల్సీలు, నగరంలో 30 మంది కార్పొరేటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా పార్టీ కోసం పనిచేసిన వారిని జగన్మోహన్ రెడ్డి గుర్తించాలని, వారు పార్టీ నుండి జారిపోకుండా చూసుకోవాలని హితవు పలికారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేక నా స్థలాలు అన్నీ ప్రభుత్వ భూముల జాబితాలో పెట్టాలని చూసారని, నన్ను ఓడించాలని మద్యం, డబ్బులు పంపిణీ చేశారని ఆరోపించారు. వైసీపీని క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా జనసేనలో పని చేస్తానన్నారు. వైసీపీలో గుడివాడ అమర్‌నాథ్ జాక్‌పాట్‌తో మంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి తన గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని వంశీకృష్ణ యాదవ్ హెచ్చరించారు.ఆత్మవిశ్వాసం ఉన్న వారెవ్వరూ నా అంత అవమానాలు భరించి వైసీపీలో ఉండరని, వైసీపీలో ఉన్నంతకాలం పార్టీ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదన్నారు. ఈ రాష్ట్రంలో బహుశా నేనే ఒక్క రూపాయి తీసుకోకుండా పార్టీ కార్యాలయాన్ని నడిపించానని, ఇప్పుడు నా మీద కామెంట్స్ చేసే వెధవలు ఈ విషయాలు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. సమయం వచ్చినప్పుడు రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని, నన్ను రెచ్చగొట్టారు.. సోషల్ మీడియా వేదిక నా మీద విమర్శలు చేస్తున్నారు అందుకే ప్రెస్ మీట్ పెట్టాను..వైసీపీ బీసీలను బాగా చూస్తే..మేమంతా మిగతా 2లో

# గాజువాక వైసీపీలో తిరుగుబాటు

### ఎమ్మెల్యే నాగిరెడ్డికే టిక్కెట్ ఇవ్వాలంటూ స్థానికుల డిమాండ్-సుబ్బారెడ్డిని మాట్లాడనివ్వని ఆ పార్టీ నేతలు

పెదగంట్యాడ, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:గాజువాకలో 'వైసీపీ' నిప్పు రాజుకుంది. ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి సారథ్యంలో గాజువాకలో శనివారం జరిగిన సమీక్షా సమావేశం రాసాభాసగా మారింది. ఇక్కడి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని మార్చడాన్ని మెజారిటీ కార్పొరేటర్లు బహిరంగంగానే వ్యతిరేకించారు. చివరకు సుబ్బారెడ్డి మాట్లాడడం మొదలు పెట్టగానే పెద్ద ఎత్తున కార్యకర్తలు గందరగోళం సృష్టించారు. పార్టీ అధిష్టానం సూచనల్ని చెప్పేందుకు ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కో%--%ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి సమక్షంలోనే వైసీపీ నేతలు తిరుగుబాటు ప్రదర్శించారు. సాక్ష్యాత్తూ జనసేన అధినేత పవన్ కల్యాణ్‌నే ఓడిరచిన తిప్పల నాగిరెడ్డిని కాదని వచ్చే ఎన్నికల్లో





మరెవ్వరికి టిక్కెట్ ఇచ్చినా తాము పని చేసేదే లేదని, మూకుమ్మడిగా పార్టీని వదిలి వెళ్లిపోతామని హెచ్చరించడంతో వైవీ నోరెత్తలేకపోయారు. గతంలో పార్టీ పెద్దలు మాట్లాడే సమయంలో కార్యకర్తలు కిమ్మనే పరిస్థితి ఉండేది కాదు. కానీ శనివారం టీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముఖ్య నేతల సమావేశంలో సుబ్బారెడ్డికి చేదు అనుభవమే ఎదురైంది. కార్యక్రమం ఆసాంతం రసాభాసాగా మారి సుబ్బారెడ్డిని అస్సలు మాట్లాడనివ్వలేదు. పార్టీ నిర్ణయాన్ని, జగన్ ఆదేశాల్ని పాటిద్దామని ఎమ్మెల్యే నాగిరెడ్డి చెబుతున్నా మహిళా కార్యకర్తలు ఊగిపోయారు. వైవీ మన మిగతా 2లో

# ఒత్తిడి నుండి ఉపశమనానికి క్రీడలు ఎంతో ఉపయుక్తం

**విజయనగరం క్రైమ్ డిసెంబర్30, మేజర్‌న్యూస్:**విజయనగరం పట్టణం విజ్జి స్టేడియం నందు విజయనగరం పోలీసు శాఖకు "విజయనగరం కింగ్స్ మరియుపార్వతీపురం మన్యం పోలీసు శాఖకు చెందిన "పార్వతీపురం పయనీర్స్" మధ్య డిసెంబరు 30న క్రికెట్ మ్యాచ్‌రసవత్తరంగా సాగింది. నిరంతర విధులు, ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకుగాను జిల్లా ఎస్పీ ఎం. దీపికఆధ్వర్యంలో విజయనగరం పోలీసు అధికారులు "విజయనగరం కింగ్స్" గాను, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీవిక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో పార్వతీపురం పోలీసు అధికారులు "పార్వతీపురం పయనీర్స్" గా క్రికెట్ పోటీలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి మరియు జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పాల్గొని, క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకరు మాట్లాడుతూ - నిరంతరం విధులను నిర్వహిస్తూ, ఎంతో ఒత్తిడి గురయ్యేపోలీసులు, ఉపశమనం పొందేందుకు విజయనగరం మరియు పార్వతీపురం మన్యం జిల్లాల ఎస్పీలు మంచి ఆలోచనతోపోలీసు అధికారుల్లో ఉత్సాహాన్ని, క్రీడా స్ఫూర్తిని నింపారన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలోను, నేరాలనునిరోధించుటలో జిల్లా ఎస్పీ కృషి అభినందనీయమన్నారు. పోలీసు సిబ్బంది ఫిట్నెస్ మెరుగుపర్చేందుకు క్రీడలుఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రభుత్వం కూడా గ్రామ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, వారిలోనిప్రతిభను వెలికి తీసేందుకు 'ఆడుదాం



- ఆంధ్రా' కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ - ఏడాదిపాటు ఎంతో క్రమశిక్షణతో విధులునిర్వహించి, కొత్త ఉత్సాహంతో నూతన సంవత్సరంలో కూడా పని చేసే విధంగా పోలీసు అధికారుల్లో ఉత్సాహాన్ని,ఆనందాన్ని నింపేందుకు రెండు జిల్లాల ఎస్పీలు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వం చేపట్టిన'ఆడుదాం - ఆంధ్రా' స్ఫూర్తితో పోలీసుశాఖ కూడా క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం మిగతా 2లో

# సంక్రాంతికి రెండు ప్రత్యేక రైళ్లు

### విశాఖ నుంచి కర్నూలు మీదుగా గద్వాల్‌కి ఒకటి
### శ్రీకాకుళం నుంచి సికింద్రాబాద్ మీదుగా
### వికారాబాద్‌కు మరొకటి
### ప్రయాణీకుల రద్దీని తగ్గించేందుకేనన్న వాల్తేరు రైల్వే

**విశాఖపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తూర్పు కోస్తా రైల్వే రెండు ప్రత్యేక రైళ్లకు పచ్చ జెండా ఊపింది. విశాఖపట్నం-కర్నూల్ సిటీ-విశాఖపట్నం, శ్రీకాకుళం రోడ్-వికారాబాద్-శ్రీకాకుళం రోడ్డు మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. పండుగ సీజన్‌లో దాదాపు అన్ని రైళ్లకు చాంతాడంత క్యూ ఉండడంతో ప్రయాణీకులు ఇప్పటి నుంచే రైళ్ల కోసం నిరీక్షిస్తున్నారు. దీంతో ఈ రెండు రైళ్లను ప్రత్యేకంగా నడపడం పట్ల ప్రయాణీకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆ రైళ్ల వివరాలిలా ఉన్నాయి.

విశాఖపట్నం - కర్నూల్ సిటీ - విశాఖపట్నం

విశాఖపట్నం-కర్నూల్ సిటీ స్పెషల్ మిగతా 2లో



## ఎంత మంది పార్టీని
# వీడినా నష్టం లేదు

### -సీతంరాజుకు బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్, ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చారు
### -పార్టీ నుంచి వెళ్లిపోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం
### -వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు



విశాఖపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అన్ని కులాలకు అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు అన్నారు. ఎండాడ, లా కాలేజీ రోడ్డులో ఉన్న పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక అనేక మందికి గుర్తింపు తీసుకొచ్చి, ఉన్నత స్థానాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఇటువంటి కోవకే చెందిన సీతంరాజు సుధాకర్ కు బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా తరువాత ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా ముఖ్యమంత్రి అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. అంతటి అవకాశం కల్పించిన పార్టీని వదిలి మిగతా 2లో

# మున్సిపల్ కౌన్సిల్స్ మధ్య పిడిగుద్దులు

### -టీడీపీ వర్సెస్ వైసీపీ-ప్రజల ముందే భాహాబాహీకి దిగిన ప్రజా ప్రతినిధులు-కక్ష సాధింపు చర్య-తెదేపా



**పార్వతిపురం, రూరల్ డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలను సమావేశాలలో అధికారుల ముందు ప్రస్తావించి ,వాటి పరిష్కారం కోసం చర్చించాల్సిన కౌన్సిల్ సభ్యులు బల ప్రదర్శనకు దిగడం విచారకరం. ఒక దశలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు సవాళ్లు చూస్తూనే ఉంటాం. కానీ పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో మాత్రం తెదేపా కౌన్సిలర్లకు అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు పిడుగులు కురిపించడం జరిగింది. వాస్తవ విషయాలను పరిశీలిస్తే శనివారం మున్సిపల్ మిగతా 2లో

## మాదక ద్రవ్యాలు
# అక్రమ రవాణాను అరికట్టాలి

### -జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్-చెక్పోస్టులు వద్ద విస్తృత తనిఖీలు
### -జిల్లా ఎస్పీ జి.ఆర్ రాధిక

**శ్రీకాకుళం,డిసెంబర్.30,మేజర్‌న్యూస్:**జిల్లాలో మాదకద్రవ్యాలు అక్రమ రవాణాను అరికట్టాలని వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్ ఆదేశించారు.శనివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో వర్చువల్ విధానం ద్వార నార్కో కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ గా జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ బి లాఠకర్, జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక కన్వీనర్ గా నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో సభ్యులుగా ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్, సబ్ కలెక్టర్, ఆర్డీఓలు, డీఈఓ, డీఎంహెచ్, జిల్లా వ్యవసాయాధికారి పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్ నందు ముందుగా గత నెలలో జరిగిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల, అమలపై కలెక్టర్,ఎస్పీ ఆరా




తీశారు.కమిటీ చైర్మన్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ అక్రమ రవాణాలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రానున్న మూడు నెలల్లో అవసరమైన సిబ్బందిని కేటాయిస్తూ నాటు సారా నిర్మూలనకు మిగతా 2లో

# రేపో మాపో భవనం పూర్తి!

### -ప్రభుత్వ స్థలంలో నిర్మాణం-అయినా పట్టని జీవీఎంసీ
### జనసేన నేత దర్జాపై స్థానికుల ఆగ్రహం



విశాఖపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్ :పెందుర్తి పరిధిలోని ప్రభుత్వ స్థలాలకు రెక్కలొస్తున్నాయి. జాగా కనిపిస్తే చాలు పాగా వేసేస్తున్నారు. రాజకీయ నాయకలు బరి తెగిస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. జనసేన పార్టీ నేత ఒకరు ఏకంగా ప్రభుత్వ భూమిలోనే నిర్మాణాలు చేపట్టేశారు. అందుకు జీవీఎంసీ అధికారులూ పరోక్షంగా సహకరించారు. దీంతో ఇంకేముంది. ప్రభుత్వ స్థలంలో నకిలీ పత్రాలతో దర్జాగా నిర్మాణాలు సాగిపోయాయి. రేపో, మాపో భవనం పని కూడా పూర్తయి పోతుంది. జీవీఎంసీ స్థానిక ఏసీపీ, టీపీవో సహకారం వల్లే ఇలా జరుగుతోందని అందరికీ తెలిసినా ఉన్నతాధికారులు మాత్రం పట్టించుకోకపోవడం బాధాకరం. ఫిర్యాదులొస్తే చర్యలుంటాయని చెబుతున్నా.. ఆధారాలతో సహా పత్రికల్లో వార్తలొస్తున్నా యంత్రాంగం నుంచి కనీసం చర్యలు లేకపోవడంపై ఆ ప్రాంత వాసులు మిగతా 2లో

## జీవీఎంసీ అదనపు కమిషనర్
# వైఎస్సార్‌కు జేడీగా పదోన్నతి



విశాఖపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్ :మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ)లో అదనపు కమిషనర్‌గా పని చేస్తున్న డాక్టర్ యాదగిరి.శ్రీనివాసరావు (వైఎస్సార్)కు జాయింట్ డైరెక్టర్ (జేడీ)గా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఏపీ రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ మిగతా 2లో

# నేతన్నకు అండగా నిలుద్దాం

### చేనేత పరిశ్రమను ఆదుకుందాం
### - బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి




అనకాపల్లి రూరల్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లాలోని సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, వాటిని పరిష్కరించేందుకు తనకు ఉన్న శక్తి, సామర్థ్యాలను నిరంతరం ఉపయోగిస్తానని ప్రముఖ సంఘ సేవకులు,బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి బైరా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాయకరావుపేట పరిసర ప్రాంతాలలో నివసించే చేనేత కార్మికుల మిగతా 2లో

# తాడేపల్లి పేలస్‌లో గందరగోళం

### సైకలాజికల్ డిజార్డర్‌తో సీఎం జగన్
### త్వరలోనే టీడీపీ జనసేన ప్రభుత్వం-మాజీ మంత్రి
### గంటా ఆరోపణ

**విశాఖపట్నం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్ :**తాడేపల్లి పేలస్‌లో గందరగోళం నెలకొందని ఈ పరిస్థితిల్లో ఏం చేయాలో తెలీక సీఎం జగన్ సైకలాజికల్ డిజార్డర్‌తో భాదపడుతున్నాడని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయన్నారు. అమలుకు వీలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ 99.9 శాతం హామీలు అమలు చేశానని బూటకపు మాటలు చెపుతున్నాడని ఆరోపించారు. ఎన్నికలకు ముందు 730 హామీలు ఇచ్చి అందులో 21 హామీలు మాత్రమే అమలు చేసాడన్నారు. అంటే కేవలం మూడు శాతం మాత్రమే అమలు చేసి అందరినీ నవరత్నాల పేరిట మోసం చేసాడన్నారు. రాజధాని అమరావతికి తూట్లు పొడిచి, విశాఖ ఎగ్జిక్యూటివ్ కేపిటల్ అని ఒక్క ఇటుకు వెయ్యకుండా, కర్నూలు న్యాయ రాజధాని అని విస్మరించాడన్నారు. టీడీపీ హయాంలో పోలవరం 74 శాతం పూర్తయితే, వైసీపీ హయాంలో 4 శాతం కూడా అవ్వలేదని ఎద్దేవా చేశారు. వైసీపీ ఘన కార్యాన్ని ఆ పార్టీ నుంచి బయటకొచ్చిన వారు కథలు కథలుగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ, సీతంరాజు సుధాకర్‌లు చెబుతున్నారన్నారు. షర్మిల, విజయమ్మలను జగన్ దూరంగా పెట్టారని, ఆఖరికి కన్సల్టెంట్ ప్రశాంత్ కిషోర్ కూడా వైసీపీని దూరం పెట్టారు అని ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్ర ప్రజలు కోరుకుంటుంది జగన్‌ను మార్చడమేనని, జగన్ కి బై బై చెప్పాలని ప్రజలు చూస్తున్నారని, భవిష్యత్ లో మరింత మంది వైసీపీ నుంచి బయటకు వచ్చే ఛాన్స్ ఉందన్నారు. త్వరలోనే భారీ మెజారిటీతో కొత్త ప్రభుత్వం రాబోతోందన్నారు. శాసనసభ మాజీ సభ్యులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేశారన్నారు. జగన్ మోహన్ రెడ్డిపై వ్యతిరేకత అయిదేళ్లకే ఇంత దారుణంగా ఉందని ఊహించలేదన్నారు. ఎంతమంది ఇంఛార్జులను మార్చినా ప్రయోజనం ఉండదని, జగన్ ని మార్చడమే మిగతా 2లో



# నా రాజకీయ భవిష్యత్ మటాష్!

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు బయటకు వస్తామని, త్వరలోనే టాప్ 10 బీసీలు వైసీపీకి యాంటీగా ఉన్నారని వివరించారు. మంత్రి అమర్ పార్టీ మారినప్పుడు ఆత్మహత్య కాదా...నేను పార్టీ మారితే ఆత్మహత్య అవుతుందా...అమర్ నువ్వు పార్టీలోకి ఎప్పుడొచ్చావ్...నేను పార్టీ కోసం జీవితం ధార పోసాను..అమర్ నాకన్నా వెనక వచ్చి వైసీపీలో జాక్ పాట్ కొట్టారని వెల్లడించారు. గతంలో జగన్ ని బూతులు తిట్టిన వారే ఇప్పుడు మంత్రులుగా ఉన్నారని, ఇప్పుడు జగన్ చుట్టూ దద్దమ్మలు చేరిపోయారన్నారు. ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి జీవీఎంసీ కార్పొరేటర్ టికెట్లు డిసైడ్ చేశారని, ఉత్తరాంధ్రలో పార్టీ పదవులు వేసింది కూడా వీసీ ప్రసాద్ రెడ్డి నే అన్నారు. మరోవైపు పవన్ కళ్యాణ్‌పై అభిమానం ఉన్న వారందరిని జనసేనలో చేర్చుస్తానని, అందరికీ జనసేనలో సముచిత స్థానం కల్పిస్తానని ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ అన్నారు. త్వరలోనే విశాఖ నుంచి జనసేనలోకి భారీగా చేరికలు ఉంటాయన్నారు. విశాఖ సిటీలో ఎక్కడైనా పోటీ చేస్తానని జగన్ను అడిగాను. కానీ గాజువాక నుంచే పోటీ చేయమన్నారని.. తాను చేయనని చెప్పానన్నారు. తనకు అవకాశం రాని చోట ఇంకొకరు మాట విన్నారన్నారు. తాను అడిగిన చోట సీటు ఇవ్వలేదనే పార్టీ మారానని.. తాను అడిగిన సీటు జనసేన ఇస్తుందని ఆశిస్తున్నట్లు వంశీకృష్ణ యాదవ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్, జనసేన నాయకుడు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గాజువాక వైసీపీలో తిరుగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబ సభ్యుల వంటి వారే అని చెబుతున్న సుబ్బారెడ్డికి కనీస మర్యాద కూడా స్థానిక నేతలు ఇవ్వలేదు. పార్టీ నిర్ణయంపై తిరుగుబాటు ప్రదర్శించి వచ్చే ఎన్నికల్లో నాగిరెడ్డిని కాదని మరెవర్నయినా తెస్తే గాజువాక వైసీపీలో ఫలితాలు తారుమారు కాదని తేసేని చెప్పేశారు.

40కార్లలో వైవీ వద్దకు..

అంతకుముందు 40కార్లలో కార్యకర్తలు, వైసీపీ నేతలు సుబ్బారెడ్డి వద్దకు వెళ్లారు. గాజువాక ఇన్‌ఛార్జ్ మార్పు విషయాన్ని ఖండించారు. ఎవరో వ్యక్తిని, కార్పొరేటర్ స్థాయి ఉన్న వారిని ఇన్‌ఛార్జిగా ప్రకటిస్తే తాము మద్దతు పలికేది లేదని లిఖిత పూర్వకంగా కూడా సుబ్బారెడ్డికి నివేదించారు. కార్యకర్తలు రగిలిపోతున్నారని వివరించే ప్రయత్నం చేశారు. ఐదేళ్ల పాటు కష్టపడి పని చేసిన నాగిరెడ్డి కుటుంబానికి ప్రాధాన్యత కల్పించకపోతే తామెవ్వరం పార్టీలో ఉండేదే లేదంటూ స్థానిక ప్రజాప్రతినిధులంతా వైవీని హెచ్చరించారు.

సామాజికవర్గం అయితే..నాకే టిక్కెట్టివ్వాలి

అదే సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య మాట్లాడుతూ గాజువాకలో సామాజిక వర్గాన్నే ప్రాధాన్యతగా తీసుకుంటే ఈ ప్రాంతంలో కాపులే అధికంగా ఉన్నారని, అలాంటప్పుడు తనకే ఎందుకు టిక్కెట్ ఇవ్వకూడదంటూ వైవీని ప్రశ్నించారు. విశాఖ ఉత్తరంలో కేకే రాజుకు సంబంధించిన సామాజిక వర్గం గుర్తు రాలేదా అంటూ వివరించారు. నాగిరెడ్డి అభ్యర్థిత్వాన్ని కాదని, యాదవులకే టిక్కెట్ ఇచ్చి కార్పొరేటర్ ఉరుకూటి చందుని ఎమ్మెల్యేగా ప్రకటిస్తే గాజువాక వైసీపీలో మళ్లీ నిప్పు రాజుకునే పరిస్థితి తలెత్తుతుందని మెజార్టీ నేతలు వైవీని హెచ్చరించారు. మొత్తానికి తొలిసారి ఈ స్థాయిలో వైవీ సమక్షంలో నిర్వహించిన సమావేశం ఇంతలా రాజుకుంటుందని ఎవరూ ఊహించలేకపోయారు.

## ఎంత మంది పార్టీని

# వీడినా నష్టం లేదు

(మొదటి పేజీ తరువాయి)

వెళ్ళిపోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఎంతమంది బయటికి వెళ్లిపోయిన వైసీపీకి వచ్చే నష్టం ఏమీ లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని జోస్యం చెప్పారు. సుధాకర్ పార్టీలో ఉంటే భవిష్యత్తులో అనేక అవకాశాలు వచ్చి ఉండేవని, జగన్మోహన్ రెడ్డి ఆ విధంగా ఆయనకు గుర్తింపుని ఇచ్చారన్నారు. పార్టీ నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో జగన్మోహన్ రెడ్డి ఎప్పుడూ ఎవరూ చేయని విధంగా అన్ని కులాలకు ప్రాధాన్యత కల్పించారని, అందులో భాగంగానే సీతంరాజు సుధాకర్ కు మంచి హోదా ఇచ్చారని, అయితే ఆయన దానిని నిలబెట్టుకోకపోవడం బాధాకరమన్నారు. తన తండ్రి ద్రోణంరాజు శ్రీనివాస్ కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఓడిపోయినప్పటికీ, విఎంఆర్ డిఏ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించడం జగన్మోహన్ రెడ్డి ఔన్నత్యాన్ని నిరూపిస్తుందన్నారు. ఏది ఏమైనప్పటికీ ఎవరు పార్టీ నుంచి వెళ్లిపోయిన వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఘనవిజయం సాధిస్తుందని, జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రజల హృదయాల్లో మరింత చేరువవుతారని చెప్పారు.

# రేపో మాపో భవనం పూర్తి!

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పనుల్కెపోయాక కూల్చేస్తారా?

జనసేన నేత కబ్జాపై ఫిర్యాదులొస్తున్నా అధికారులు పట్టించుకోలేదు. ప్రభుత్వ స్థలంలో దర్జాగా కమర్షియల్ భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నా అడ్డే లేదు. దీంతో పనులు పూర్తయ్యాక ఏం చేస్తారు..కూల్చేస్తారా అంటూ అక్కడి వారు మండిపడుతున్నారు. చినముషిడివాడలోని బీఆర్‌టీఎస్ రోడ్డును ఆనుకుని విశాల్ మార్ట్ సమీపంలో 250గజాల ప్రభుత్వ స్థలం ఉంది. సర్వే నంబర్ 110లో అసలు సబ్ డివిజనే లేదు. అయినప్పటికీ 97వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షుడు సేనాపతి సోమశేఖర్ నాయుడు మాత్రం ఆ స్థలంపై కన్నేశారు. జీవీఎంసీ టీపీవో తేజాను సంప్రదించగా, తనకు రూ.70లక్షల వరకు ముట్టజెబితే ఆ స్థలం మీదేనంటూ ఆయన ఆఫర్ ఇచ్చారు. దీంతో అదే స్థలాన్ని సర్వే నంబర్ 110/1గా చేసేసి నకిలీ పత్రాలతో నిర్మాణాలు ప్రారంభించేశారు. ఎవరడిగినా తన వద్ద ధృవీకరణ పత్రాలున్నాయంటూ జనసేన నేత హల్ చల్ చేస్తున్నారు. అంతే కాకుండా జీవీఎంసీ నుంచి ప్లాన్ కూడా తెచ్చేసుకున్నారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేసి, సర్వే నంబర్ మార్చేసి, నకిలీ పత్రాలు సృష్టించి అక్కడ కమర్షియల్ భవనం కట్టేస్తున్నారంటే అధికారులు ఏం చేస్తున్నట్టో ఎవరికీ అర్థం కావడం లేదు. ఇప్పుడు భవనం పనులు కూడా పూర్తి కానున్నాయి.

### జీవీఎంసీ అదనపు కమిషనర్ వైఎస్సార్‌కు జేడీగా పదోన్నతి

(మొదటి పేజీ తరువాయి)

సెక్రెటరీ శ్రీలక్ష్మి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, అధికారులు, సిబ్బంది వైఎస్సార్‌ను అభినందించారు.

# నేతన్నకు అండగా నిలుద్దాం

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలు, ఇబ్బందులను గుర్తించామన్నారు. రాష్ట్రంలోని చేనేత కార్మికుల కష్టనష్టాలను నివారించేందుకు మరమగ్గాలు ఏర్పాటు చేసుకోవడానికి కృషి చేయాలి. ఆధునిక డిజైన్లు, కొత్త ఉత్పత్తులకు చేనేత కార్మికులకు ట్రైనింగ్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలి. చేనేత కార్మికులకు ఆరోగ్య భీమా, కరెంట్ సబ్సిడీ వచ్చేటట్లు కృషి చేయాలి. చేనేత కార్మికులు నూలు వంటి వాటిని కొనుక్కోవటానికి రుణ సదుపాయం, మరమగ్గాలుగా మార్చుకోవడానికి కావలసిన మూలధనం బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం ఏర్పాటు కు కృషి చేయాలి. చేనేత, హస్తకళ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి మంచి ధర వచ్చేటట్టు ఏర్పాటు చేయాలి. చేనేత కార్మికులకు వృద్ధాప్య పెన్షన్లు వచ్చేటట్టు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.

# తాడేపల్లి పేలస్‌లో గందరగోళం

ఈ రాష్ట్ర ప్రజల ప్రధాన కోరికగా ఉందన్నారు. త్వరలోనే టిడిపి-జనసేన ప్రభుత్వం రానుందని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి లొడగల కృష్ణ, ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ చిక్కాల విజయబాబు, పొడుగు కుమార్, నడిగట్ల శంకర రావు, కోనేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి నుండి ఉపశమనానికి క్రీడలు ఎంతో ఉపయుక్తం

(మొదటి పేజీ తరువాయి)

అభినందనీయమన్నారు.టాస్ గెలిచి బ్యాటింగు ఎంచుకున్న విజయనగరం కింగ్స్ 20 ఓవర్లలో 8 వికెట్లును కోల్పోయి 147 పరుగులుసాధించారు. బ్యాటింగులో ఎస్ఐ నవీన్ పడాల్ 44 బంతులు ఆడి 6 ఫోర్లు, ఒక సిక్స్ తో 58పరుగులు సాధించగా,ఎస్ఐ కె.కె.కె.నాయుడు 16పరుగులు చేసారు. పార్వతీపురం పయనీర్స్ జట్టులో ఎస్ఐ. అనిష్ 4 ఓవర్లు బౌలింగ్ వేసి3 వికెట్లును పడగొట్టారు. 148 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగు ప్రారంభించిన పార్వతీపురం పయనీర్స్ 18.1ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 149 పరుగురు చేసి విజయం సాధించింది. ప్రొఫెషనల్ క్రికెట్ ను తలపించినమ్యాచ్ లో ఆద్యంతం ఆసక్తికరంగా మ్యాచ్ రెండు వైపులా మొగ్గుతూ, చివరకు పార్వతీపురం పయనీర్స్ 11 బాల్స్‌మిగిలి ఉండగానే విజయం సాధించింది. పార్వతీపురం పయనీర్స్ జట్టులో ఎస్ఐ అనిష్ ఒక సిక్స్, 7 ఫోర్లుతో 50పరుగులు చేయగా, పార్వతీపురం ఎస్పీ విక్రాంత్ పాటిల్ 22 పరుగులు, ఎస్.ఐ అజయ్ 45 పరుగులు చేసి, చక్కటిసహకారాన్ని అందించి, విజయంలో కీలకపాత్ర పోషించారు. ఈ క్రికెట్ మ్యాచ్లో ఎస్ఐ అనిష్కు 'మ్యాన్ఆఫ్ మ్యాచ్' లభించింది. బెస్ట్ బ్యాట్స్మన్గా ఎస్ఐ నవీన పడాల్, బెస్ట్ బౌలర్ సిఐ వెంకటరావు, బెస్ట్ ఫీల్డర్‌ట్రైనీ డిఎస్పీ మహేంద్ర, బెస్ట్ క్యాచర్ ఎస్ఐ షణ్ముఖరావులు ఎంపికయ్యారు.

ముగింపు వేడుకల్లో ఇరు జిల్లాల ఎస్పీలు ఎం.దీపిక మరియు విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ - నూతనసంవత్సర ప్రారంభానికి ముందు విజయనగరం మరియు పార్వతీపురం మన్యం జిల్లాల పోలీసుశాఖ అధికారుల్లో ఈక్రికెట్ మ్యాచ్ మంచి ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఇరు జట్లకు చెందిన అధికారులు చక్కని క్రీడా స్ఫూర్తితో మంచిప్రతిభను కనబర్చారని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కూడా సమిష్టిగా పని చేసి, శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేయాలని పోలీసు అధికారులు, సిబ్బందిని కోరారు.విజయనగరం పోలీసు కప్ - 2023 విజేతగా నిలిచిన పార్వతీపురం పయనీర్స్ జట్టుకు విన్నర్స్ ట్రోఫీని,విజయనగరం కింగ్స్ జట్టుకు రన్నర్స్ ట్రోఫీని, మెడల్సన్న పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మరియువిజయనగరం జిల్లా ఎస్పీ ఎం. దీపిక అందజేసారు.ఈ క్రికెట్ మ్యాచ్ లో పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, విజయనగరం జిల్లా ఎస్పీ ఎం. దీపిక,పార్వతీపురం అదనపు ఎస్పీ ఓ. దిలీప్ కిరణ్, పార్వతీపురం ఎఎస్పీ సునీల్ సరోన్, పాలకొండ డిఎస్పీ జి.వి.కృష్ణారావు,ట్రైనీ డిఎస్పీ మహ్మద్ షేక్ అజీజ్, విజయనగరం డిఎస్పీ ఆర్. గోవిందరావు, దిశ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ట్రాఫిక్‌డిఎస్పీ డి. విశ్వనాధ్, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ట్రైనీ డిఎస్పీ మహేంద్ర సిఐలు కె.కె. వి. విజయనాథ్, బి. వెంకటరావు,ఆర్ఎలు శ్రీనివాసరావు, గోపాలనాయుడు, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్సు, ఇతర పోలీసు అధికారులు ఈ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సంక్రాంతికి రెండు ప్రత్యేక రైళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్స్‌ప్రెస్(08541) విశాఖపట్నం నుండి జనవరి10, 17, 24 తేదీలలో సాయంత్రం 17.35 గంటలకు విశాఖలో బయలుదేరి ఆ మరుసటి రోజు ఉదయం 07.50 గంటలకు కాచిగూడకు చేరుకుంటుంది. అక్కడి నుంచి మధ్యాహ్నం 13.25 గంటలకు కర్నూలు నగరానికి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నం.08542 పేరుతో కర్నూలు సిటీ - విశాఖపట్నం స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు కర్నూలు సిటీ నుండి జనవరి 11, 18, 25 తేదీలలో సాయంత్రం 15.30 గంటలకు బయలుదేరి ఆ మరుసటి రోజు రాత్రి 20:10 గంటలకు కాచిగూడకు చేరుతుంది. ఆ మరుసటి రోజు ఉదయం11.00 గంటలకు విశాఖకు చేరుకుంటుంది. ఈ ప్రత్యేక రైలు దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, కాచిగూడ, ఉమ్దానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్ మరియు గద్వాల్ మధ్య ప్రయాణిస్తూ కర్నూలు చేరుతుంది. ఈ రైలులో 2- సీటింగ్ కమ్ లగేజ్ రేక్, 4 - జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు, 10- స్లీపర్ క్లాస్ కోచ్‌లు, 3-3వ ఏసీ టైర్ కోచ్‌లు, 1-2వ ఏసీ కోచ్‌లు ఉంటాయి.

శ్రీకాకుళం రోడ్ -వికారాబాద్ - శ్రీకాకుళం రోడ్

1. రైలు నెం.08547 శ్రీకాకుళం రోడ్-వికారాబాద్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ జనవరి 12, 19, 26 తేదీలలో శ్రీకాకుళం రోడ్‌లో 17.00 గంటలకు బయలుదేరుతుంది. ఇది దువ్వాడకు రాత్రి 20.18 గంటలకు చేరుకుని మరుసటి రోజు ఉదయం 9 గంటలకు వికారాబాద్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో రైలు నం.08548 వికారాబాద్ - శ్రీకాకుళం రోడ్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ జనవరి 13, 20, 27 తేదీలలో రాత్రి 20.25 గంటలకు వికారాబాద్ నుండి బయలుదేరి ఆ మరుసటి రోజు ఉదయం 09.48 గంటలకు దువ్వాడ మధ్యాహ్నం 12.15 గంటలకు శ్రీకాకుళం రోడ్డుకు చేరుకుంటుంది.ఈ రైలు పొందూరు, చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, పెందుర్తి, సింహాచలం నార్త్, దువ్వాడ, అన్నవరం, సామల్‌కోట్, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట - శ్రీకాకుళం మధ్య రోడ్డు, లింగంపేట, లింగం మీదుగా వికారాబాద్ చేరుతుంది. ఈ రైలులో 2- సీటింగ్ కమ్ లగేజ్ రేక్, 4 - జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు, 10- స్లీపర్ క్లాస్ కోచ్‌లు, 3-3వ ఏసీ టైర్ కాచెస్, 1-2వ ఏసీ కోచ్‌లుంటాయి.

# మున్సిపల్ కౌన్సిల్స్ మధ్య పిడిగుద్దులు

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో సమావేశ మందిరంలో సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎజెండాలోని అంశాలను చర్చిస్తూ ఒక దశలో సమావేశం చివరి దశ చేరుకుంది. జీరో అవర్ లో ఏవైనా ప్రశ్నలు ఉంటే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని చైర్పర్సన్ కోరడంతో చెందిన 8వ వార్డు కౌన్సిలర్ నారాయణరావు జోక్యం చేసుకొని వాళ్ళ అంశాలను ప్రస్తావించారు. ఈ ప్రశ్నలకు అధికారులు జవాబు ఇస్తుండగా, 8వ వార్డు కౌన్సిలర్ అసహనం వ్యక్తం చేసి వాకౌట్ చేస్తూ బయటకు వచ్చారు. దీంతో సమావేశ మందిరంలో ఉన్న పలువురు విలేకరులు నారాయణరావును ప్రశ్నించగా అసహనానికి గురైన కౌన్సిల్ సభ్యులపై దుర్భాషలాడారు. ఈ పదజాలంని విన్న 25 వ వార్డు కౌన్సిలర్ నిమ్మకాయల సుధీర్ భావోద్వేగాలకు లోనై ఇరువురి మధ్య తోపులాట జరిగింది ఒక దశలో ఇద్దరు కౌన్సిలర్ కూడా యువకులు కావడంతో బలపరీక్షకు దిగి పిడిగుద్దులు గుద్దు కొన్నారు.

ఈ సంఘటనలో అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ సుధీర్ వేసుకున్న బట్టలు చెరిగిపోక ప్రతిపక్షానికి చెందిన కౌన్సిలర్ నారాయణరావుకు ఒక దశలో దెబ్బలు తగిలే అని చెప్పాలి విషయం తెలుసుకున్న పార్టీల నాయకులు ఇద్దరిని నచ్చచెప్పి కార్యాలయం నుంచి బయటకు పంపించే ప్రయత్నం చేశారు అయితే అధికార పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేస్తారని సమాచారం. అదే జరిగితే తగ్గేది లేదని తెదేపా వర్గీయులు కూడా న్యాయం కోసం పోలీస్ స్టేషన్ మెట్లకి అవకాశం లేకపోలేదు. ఏదేమైనా పార్టీల మధ్య జరిగిన ఘర్షణ చిలికి చిలికి గాలివానుల మారుతుందో ,నాయకులు చొరవతో సద్దుమణుగుతుందో వేచి చూడాలి.

# మాదక ద్రవ్యాలు అక్రమ రవాణాను అరికట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సమన్వయం చేసుకుంటూ నాట్ సార తయారి అవకాశమున్న ప్రాంతాల్లో రైడ్స్, కార్డన్ చేర్చ్ లు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని గంజాయి ఉత్పత్తి లేకపోయినప్పటికీ ఒడిస్సా రాష్ట్రం నుంచి అక్రమంగా రవాణా జరిగే అవకాశం ఉన్నందున చెక్పోస్ట్ లవద్ద తనిఖీలు చేపట్టి గంజాయి అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని ఆయన పేర్కొన్నారు. ఒడిస్సా రాష్ట్రం నుంచి తరలించే అక్రమ మద్యాన్ని నియంత్రించెందేకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు.మాదకద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై అధికారులు పాఠశాలలు,కళాశాలలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.జిల్లా ఎస్పీ రాధిక మాట్లాడుతూ జిల్లా సరిహద్దు కేంద్రాల్లో చెక్పోస్టులు వద్ద సిబ్బందిని ఏర్పాటు చేసి విస్తృతంగా వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఇచ్చాపురం, పాతపట్నం చెక్పోస్టులు తోపాటు అదనంగా మారో రెండు చెక్పోస్టులను కోత్తూరు, మెలియపుట్టి వద్ద అంతర్రాష్ట్ర చెక్పోస్టులు ఏర్పాటు చేసి మరింత భద్రత పంచుతున్నమని ఆమె తెలిపారు.జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం నియంత్రణ చర్యలలో భాగంగా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం సమన్వయంతో జాయింట్ రైట్స్ నిర్వహిస్తున్నామని అదేవిధంగా రైల్వేస్టేషన్లో బస్ స్టేషన్లు పోలీస్ జాగిలాలతో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 19 కేంద్రాల్లో మాదక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రభాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం పేర్కొన్నారు.గంజాయి మాదకద్రవ్యాలు వినియోగం లేకుండా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు కార్యాలయం నుంచి ఎస్ఈ బి జెడి ఎన్.మణికంఠ, ఎడిషన్ ఎస్పి విఠలేశ్వర రావు,డి.ఎం.అండ్.హెచ్.ఓ అనురాధ, ఆర్టీసి డీఎం పిబి మల్లిఖర్జురావు, సిఐలు పీ శ్రీనివాస్,ఎస్ఈబి అధికారులు నాగేశరరావు , వర్చ్యువల్ ద్వార ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రాధమిక సదుపాయాలు ఉండాలి

### - శత శాతం ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించాలి

### - జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

**విజయనగరం బ్యూరో, డిసెంబరు 30, మేజర్‌న్యూస్:** జిల్లాలో గల అన్ని పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతులైన తాగు నీరు, టాయిలెట్లు, రాంప్ లు, లైట్స్, తదితర ప్రాధమిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. వచ్చే మూడు రోజుల్లో సెక్టరల్ అధికారులు, ఎ ఈ ఆర్ ఓ లు ప్రతి పోలింగ్ స్టేషన్ ను తనిఖీ చేసి ప్రస్తుతం ఉన్నటువంటి మౌలిక వసతుల పై వాస్తవమైన, ఖచ్చితమైన నివేదికను జనవరి 4 వ తేదీ నాటికి అందించాలని సూచించారు. శనివారం ఎన్నికల ఆర్.ఓ లు, ఈ ఆర్ ఓ లు, సెక్టరాల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 4 వ తేదీలోగా ఈ ఆర్ ఓ లాగిన్ లో అప్లోడ్ చేయాలని, అలా అప్లోడ్ చేసిన నివేదికను బట్టి ఏ ఏ పోలింగ్ స్టేషన్ కు ఏ ఏ అవసరాలు ఉన్నాయో గుర్తించి నిధులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నివేదిక ఎన్నికల కమిషన్ కు పంపడం జరుగుతుందని, పూర్తి వెరిఫికేషన్ అనంతరం వాస్తవ రిపోర్ట్ అప్లోడ్ చేయాలని తెలిపారు. ఎలాంటి అవసరాలు లేవని, అన్ని వసతులు ఉన్నాయని భావిస్తే ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లే భావించడం జరుగుతుందని, ఆఖరి నిమిషం లో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు. 80 శాతం పైబడి పోలింగ్ స్టేషన్లు ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నందున సదుపాయాల కల్పనకు అవసరమయ్యే నిధులను పాఠశాల నిర్వహణ నిధుల నుండి ఖర్చు చేయాలని తెలిపారు. వెంటనే ఆయా హెడ్ మాస్టర్లతో మాట్లాడుకొని, స్కూల్ నిర్వహణా కమిటి అనుమతులు తీసుకోవాలని తెలిపారు. పనులన్నీ జనవరి 20 నాటికి పూర్తి చేసి మలి నివేదికను అప్లోడ్ చేయవలసి ఉంటుందని తెలిపారు. ప్రైవేటు భవనాలలో ఉండే పోలింగ్ స్టేషన్ల కు గాను ప్రాధమిక సౌకర్యాల కల్పనకు భవనాల యజమానులతో మాట్లాడి ఏర్పాటు చేయించాలని తెలిపారు. క్లెయిమ్స్ , అభ్యంతరాల డిస్పోజల్ కు గడువు పెంచినందున పెండింగ్




ఉన్న దరఖాస్తులన్నిటిని ఈ 10 రోజుల్లో పూర్తిగా డిస్పోజ్ చేయాలని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల వారు ఫైనల్ పబ్లికేషన్ కోసమే ఎదురు చూస్తున్నాయని, అందరి ఫిర్యాదులను , దరఖాస్తులను మరొక్క సారి పరిశీలించి పరిష్కారం చేయాలని తెలిపారు. శత శాతం తప్పుల్లేని ఓటర్ల తుది జాబితాను రూపొందిచాలన్నారు. ముఖ్యంగా మరణాలు, డూప్లికేషన్ , అనమోలీస్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బి.ఎల్.ఓ ల ను దగ్గర పెట్టుకొని ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా చూసి ఎ ఈ ఆర్ ఓ లు పరిష్కరించాలన్నారు. ఓటర్ల జాబితాల్లో తప్పులుంటే వారే బాధ్యత వహించవలసి ఉంటుందని స్పష్టం చేసారు. ఈ సమావేశం లో జే.సి మయూర్ అశోక్, డి.ఆర్.ఓ అనిత, డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర రావు, దొర, సుధా రాణి, సెక్టరాల్ అధికారులు పాల్గొన్నారు.

# ద్వార పూడిలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ

**విజయనగరం రూరల్, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ద్వారపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు గారు ఇంటింటి ప్రచారం నిర్వహించి అనంతరం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ద్వారపూడిలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, మండలం పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి లు బొద్దుల నరసింగ రావు, గంటా పొలినాయుడు పట్టణ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, ఆల్తి బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ యోధులారా. పోరాట స్ఫూర్తి నీ వదిలి పెట్టొద్దు

### అంగన్వాడీ పోరాటానికి టిడిపి నేత సంఘీభావం



విశాఖపట్నం,డిసెంబర్ 29, మేజర్‌న్యూస్:తమ హక్కుల సాధన కై పోరాటం చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ పోరాట స్ఫూర్తి నీ వదిలి పెట్టొద్దనీ తెలుగు దేశం పార్టీ యువ తేజం ఆడారి కిషోర్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం అంగన్వాడీ కార్యకర్తల దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.విశాఖ పట్నం కార్పొరేషన్ ఎదురుగా ధర్నా చౌక్ దగ్గర అంగన్ వాడి కార్యకర్తలు నిర్వహిస్తున్న నిరసన శిబిరం లో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. సేవా దృక్పథానికి నిదర్శనం అంగన్వాడీలు అని, వాళ్ళని గౌరవంగా చూసుకోవాలని అధికారులకు సూచించారు. భారత దేశంలో అత్యంత ఓర్పు, సహనం, శక్తి ఉన్నవాళ్లు మహిళలేనన్నారు. భారత దేశంలో గ్రామ స్థాయి నుంచి అన్ని ప్రభుత్వ సర్వే లు, సంక్షేమ పథకాలు పంపిణీ సహా అన్ని పనులూ కేవలం అంగన్వాడి లకే చెప్తారని, అలాంటిది వాళ్ళ కనీస డిమాండ్లను నెరవేర్చకపోవడం పాలకుల నిర్లక్ష్యం అన్నారు. ఈ రాక్షస పాలన లో ఏ ఒక్క ప్రభుత్వ విభాగం కూడా సంతృప్తి గా లేవని, నాలుగున్నరేళ్ళ కాలం లో హామీలు అన్ని తుంగలోకి తొక్కారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శరగడం రాజశేఖర్, పీలా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు



విశాఖపట్నం,డిసెంబర్ 29, మేజర్‌న్యూస్: అంగన్వాడి సమ్మె 19వ రోజు సందర్భంగా ఈరోజు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టాం. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ గారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి వెంటనే చర్చలు ప్రారంభించాలని కోరారు. అంగన్వాడీలకు కేవలం 1000? రూపాయలు వేతనం పెంచి, ?4,500 పెంచామని అబద్ధాలు చెప్పడం మానాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీలను సచివాలయాలకు అప్పజెప్పడం మానాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షాన జనవరి మూడో తారీఖున కలెక్టర్ ఆఫీసులో ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్షల కార్యక్రమానికి యూనియన్ నాయకురాలు ఆర్ శ్యామల, యూనియన్ అర్బన్ ప్రాజెక్ట్ నాయకురాలు చెల్లయమ్మ గారు, ఐ ఎఫ్ టు యు నాయకురాలు రామలక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు.

## దిబ్బిడి 'ఆడుదాం ఆంధ్రా'

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

**బుచ్చయ్యపేట, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** మండలంలో దిబ్బిడి జడ్పీ హైస్కూల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన "ఆడుదాం ఆంధ్రా" కార్యక్రమంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మ శ్రీ పాల్గొన్నారు. వీరికి పాఠశాల ఉపాధ్యాయులు మరియు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పిల్లలందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. మీరందరూ మీరు ఎంచుకున్న ఆటలలో మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ప్రైజ్ మనీ గెలవాలి అని అన్నారు. పిల్లలకు చదువుతోపాటు ఆటలు కూడా ఆరోగ్యానికి కూడా ఎంతో మెరుగని తెలిపారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు అందరితో మాట్లాడి పిల్లలకు చదువుతోపాటు ఆటల్లో కూడా మంచి ఉత్సాహంగా ఆడించి అని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాకవరపు నాగేశ్వరి దేవి నాగరాజు, వైస్ ఎంపీపీ - 1 దొండా లలిత నారాయణమూర్తి, వైస్ ఎంపీపీ -2 గొంపా చినబాబు, స్థానిక సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం భాష, మండల పార్టీ అధ్యక్షులు జోగా కొండబాబు, ఎంపీడీవో సువర్ణ రాజు, చోడవరం మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఏడువాక సత్యారావు, వైసిపి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నమ్మి అప్పలరాజు యాదవ్, పాఠశాల హైస్కూల్ కమిటీ చైర్మన్ పాతాళ సత్తిబాబు, సీనియర్ నాయకుడు కోవెల జనార్ధన, గ్రామ వైసిపి నాయకులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిమడాం గ్రామం లో ఆడుదాం ఆంధ్ర



**జలుమూరు, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం తిమడాం గ్రామం లో ఆడుదాం ఆంధ్ర ఆటలు సర్పంచ్, ఎంపీటీసీ చేతులు మీడిగా జరిగాయి ఈ కార్యక్రమనికి ఎక్కడ మంది యూత్,గ్రామ నాయకులు టీం లీడర్ చల్ల సురేష్, హాజరైరు ఈ కార్యక్రమనికి సర్పంచ్, ఎంపీటీసీ మాట్లాడుతూ, ఆటలు మన శరరానికి ఎంతో ఉల్లాసని ఉత్సహస్తావని ఇస్తావని అన్నారు, ఇలాంటి కార్యక్రమలు ఒక మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ వైస్ జగన్ మోహన్ రెడ్డి గారి వల్లే అని కొనియాడారు,సర్పంచ్ వెలమల సత్యవతి, ఎంపీటీసీ వెలిమల ఆసిరినాయుడు, పి ఈ టీ, గొండు లత, సెక్రటరీ రాము, బాలకృష్ణ, సచివాలయం సిబ్బంది,అల్ ఇండియా రోడ్ సేఫ్యటీ కాంట్రాక్టు చల్ల సురేష్, పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

**అరకులోయ, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడితే చర్యలు తప్పవని అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రుద్రశేఖర్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరులతో శనివారం మాట్లాడుతూ 2023వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం చెబుతూ సంబరాలు జరుపుకునే వారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దన్నారు. ఈ నెల 31వ తేదీ ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను అన్ని వర్గాల ప్రజలుప్రశాంత వాతావరణంలో ఆహ్లాదకరంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన, అశ్లీల నృత్యాలు ప్రదర్శించిన ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రముఖ పర్యాటక కేంద్రం అందచందాల అరకులోయను సందర్శించే పర్యాటకులు పోలీసులు విధించిన నియమ నిబంధనలను ఉల్లంఘించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సంవత్సరం ముగింపు రోజు ఆదివారం ముందు జాగ్రత్త చర్య భాగంగా పోలీసులు గస్తీ తిరుగుతారన్నారు. రిసార్ట్స్, లాడ్జింగ్ లలో విడిది చేసే పర్యాటకులు నూతన సంవత్సర సంబరాలను పురస్కరించుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించరాదని ఆయన చెప్పారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను పోలీసులను అప్రమత్తం చేసినట్టు స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రుద్రశేఖర్ తెలిపారు.

# సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో ఫ్యూజన్

పరవాడ డిసెంబర్ 30 మేజర్ న్యూస్:మండలంలో గల సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థుల మనోవనం లో వికసిస్తున్నా వెలుగురేఖలైన నాట్యం,గీతం, సంగీతం,చిత్రలేఖనం,కృత్రిమ మేధవంటి అంశాల సమ్మేళనంతో ఫ్యూజన్ అను ఉత్సవం ను విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తో కలిసి శనివారం ఉత్సహం గా జరుపుకొన్నారు.ఈ కార్యక్రమం లో చిన్నారులు కౌబోయ్, కాశ్మీరి, రాజస్థాని, తిల్లనా, వంటి నృత్య ప్రదర్శన చేయగా రైతుల స్థితి గతులు గురించి ప్రదర్శించిన నృత్యం చూపరలును ఎంతగానో ఆకట్టుకున్నాయి.చిన్నారులు వినిపించే గేయాలు ఎన్నో కనిపించని గాయాలనూ ప్రతి రూపాల లేదా మనసులో భావాలకు మాటల రూపంమా అన్నట్టు ఉండగా మన సంస్కృతిలో భాగమయిన చిత్రలేఖనం జీవకళ ఉట్టిపడి నైనానందభరితమై అహుతులను అలరించాయి.ఇ కార్యక్రమం కు ఉద్దేశించి సంస్కృతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ పి. సూర్యనారాయణ రెడ్డిమాట్లాడుతూ చిన్నారులలోభావొద్వేగాలు కరువు అవుతున్నాయని మానశిక ఉల్లాసం కోసం ప్రతి తల్లిదండ్రులు పౌష్టికఆహారం, క్రీడలు, చదువు వంటివి వరస క్రమం పాటించాలి అని కోరారు.ఒకప్పుడు కళలు కడుపు నింపుతాయా అన్న నిట్టూర్పు నుండి ఆర్థిక వ్యవస్థకు ఆరోప్రాణం గా మారిన సంగీతం, చిత్రలేఖనం, నాట్యం, కృత్రిమమేధ వైపుకు విద్యార్థులకు చూడడం ఆనందం



అని అందులకు విద్యార్థుల తల్లిదండ్రులు కృషి అభినందనియమని తెలిపారు.ఈ కార్యక్రమం ను చక్కగా నిర్వహించడం లో ప్రముఖపాత్ర పోషించిన పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి, సీఈఓ, కె. నిశాంత్, కోఆర్డినేటర్ రామలక్ష్మి, డాన్స్, ఆర్ట్ మాస్టర్ జ్యోతిర్మయి, ఎమ్.శంకర్ , మరియు వారికి సహకరించే ఉపాధ్యాయులకు, విద్యార్థులతల్లిదండ్రులకు, పాఠశాలలో డైరెక్టర్పి. ఉదయనాగశ్రీ అభినందనలు తెలిపారు.




**అనకాపల్లి-అల్లూరి**

## జగనన్న మా సెంటర్లు తెరిపించవు

### -తమ తల్లులతో కలిసి చిన్నారులు ఆవేదన



పరవాడ, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ జగనన్న మా సెంటర్లు తెరిపించవు అంటు తమ తల్లులతో కలిసి చిన్నారులు ఆవేదన చెందుతూ అంగన్వాడి వర్కర్స్ తో కలిపి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా మండలంలో పలు గ్రామ సచివాలయంల వద్ద పెద్ద ఎత్తున చేరుకుని ధర్నా చేశారు. అనంతరం సచివాలయం సిబ్బందికి మెమొరండాలు అందజేశారు .శనివారం అంగన్వాడీలు లబ్ధిదారులు కలసి వాడచీపురుపల్లి, పరవాడ, ఈ బోణింగి, కలపాక, లంకెలపాలెం , పెద్దముషిడివాడ మంత్రి పాలెం, మర్రిపాలెం, ఫార్మాసిటీ కాలనీ తానం, భరిణికం, దేశపాత్రునివాని పాలెం సచివాలయాల వద్ద ఆందోళన నిర్వహించి నాణ్యమైన సరుకులు అంగన్వాడీ కేంద్రాలకు ఇవ్వాలని అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని గ్రాడ్యుటీ చెల్లించాలని నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగించారు .సాలాపు వానిపాలెం సచివాలయంలో మధ్యాహ్నం 12 గంటలైనా సచివాలయం సిబ్బంది ఎవరు అందుబాటులో లేకపోవడంతో మూసుకున్న సచివాలయం గోడకి లబ్ధిదారులు అంగన్వాడీలు మెమోరెండాన్ని గోడకు అంటించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు సిహెచ్ దేవి ,ఎస్ పార్వతి, రామలక్ష్మి, రమణమ్మ, వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ, కృష్ణవేణి, నీలిమ, ప్రభ, దేవి, రమణి,తదితరులు పాల్గొన్నారు.

## 19వరోజుకుచేరుకున్న అంగన్వాడీలసమ్మె

అచ్చుతాపురం,డిసెంబర్ 30,మేజ ర్ న్యూస్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 19వరోజుకు చేరుకున్న నేపథ్యంలో శనివారం అంగన్వా డీ కేంద్రాలకు వస్తున్న పిల్లల తల్లిదండ్రులతో మండల కేంద్రంలో అంగన్వాడీ వర్కర్లు స్థానిక ఎమ్ పీ డి ఓ విజయలక్ష్మి కు వినతిపత్రం అందజేశారు.అనంతరం భారీర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడి వర్కర్లు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు అర్ రాము, మండల కన్వీనర్ కె.సోమునాయుడు, అంగన్వాడీ హెల్పర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బి.జయ వరలక్ష్మి, నారాయణమ్మ,పద్మ, వెంకటలక్ష్మి, మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయ డం పట్ల రాష్ట్రప్రభుత్వం తీవ్ర మైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నద ని ఆందోళన వ్యక్తం చేశారు. సమ్మెప్రారంభమై 19 రోజులు కావస్తున్నా కనీసం అంగన్వాడీ ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టక పోవడం శోచనీయమ న్నారు.ఇప్పటి కైనా రాష్ట్రప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి అంగన్వాడీలకు జీతాలుపెంచేం దుకు, గ్రాడ్యుటి చెల్లించేందుకు చర్య లు చేపట్టాలనికోరా రు.ర్యాలీ అనంతరం గ్రామ పంచాయతీ సచివాలయ మండల పరిధిలోని అన్ని కార్యదర్శిలకు వినతి పత్రమును అందజేశారు

## అవ రాజాం గ్రామంలో ఆడుదాం ఆంధ్ర క్రికెట్ ప్రారంభం

అచ్యుతాపురం డిసెంబర్ 30 మేజర్ న్యూస్.. మండలంలో అవసోమవరం సచివాలయం పరిధిలో గల అవ రాజాం పంచాయితీలలో శనివారం సర్పంచ్ కోలా నాగమణి,అప్పాలరాజు, గ్రామ అధ్యక్షులు తేటకాల శ్రీను వాసరావు ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర ఆటల్లో భాగంగా ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో యువకులు, నాయకులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం



అచ్యుతాపురం డిసెంబర్ 30 మేజర్ న్యూస్: డిసెంబర్ 30 మేజర్ న్యూస్..అచ్యుతాపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం జరుగుచున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రాజాన రమణ సరోజినీ దంపతులు (కుమార్ పురం) వారి సహకారంతో అన్నదాన కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది వారికి వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ తరపున దన్యవాదములు తెలియజేశారు.

## దళితుల సమస్యలు సత్వరమే పరిష్కారానికి కృషి చేయాలి





దేవరాపల్లి, డిసెంబరు 30 (మేజర్ న్యూస్) : దళితుల సమస్యలు సత్వరమే పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు అన్నారు. స్థానిక అంబేద్కర్ కాలనీలో శనివారం మధ్యాహ్నం పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. తాసిల్దార్ లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎస్సీ ఎస్టీ చట్టాలు, పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం తహసిల్దార్ లక్ష్మి దళితుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమగ్ర భూ సర్వే లో భాగంగా అర్హులైన దళితులందరికీ సాగు హక్కు పట్టాలను మంజూరు చేస్తామన్నారు. భూ సర్వే కు ప్రతి ఒక్కరూ సహకరించి అడిగిన వివరాలు అధికారులకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు కె.వి రమణ, కాటపల్లి అప్పారావు, స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ , ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, సోషల్ వెల్ఫేర్ ప్రతినిధి డి. రమేష్ తదితరులు

## రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి




రావికమతం డిసెంబర్ 30 మేజర్ న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు సంతృప్తికరమైన వైద్యం అందించాలని ఎంపిపి పైలరాజు కోరారు. మండలంలో కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా సిబ్బంది హాజరు ఆసుపత్రిలో , కుక్క కాటు పాము కాటుకు అవసరమైన వ్యాక్సిన్లు ఉన్నవీ లేనివీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులతో మాట్లాడుతూ ప్రస్తుతం వైద్యంపై రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు దీనికి అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు పూర్తిస్థాయి వైద్యాన్ని అందించాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ , జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు ఈ సందర్భంగా సిబ్బంది ఏఎన్ఎం ఆశా కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన మీటింగ్ హాలు లేదని దీనివల్ల ఇబ్బంది పడుతున్నామని వైద్యాధికారిణి రజిని ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు నాడు నేడు పథకంలో ఈ ఆస్పత్రిలో సమావేశ మందిరం నిర్మించుకొనుటకు పది లక్షల రూపాయలు మంజూరయ్యాని ప్రస్తుత ఆసుపత్రి పైభాగంలో మీటింగ్ హాలు నిర్మాణం త్వరలో చేపడతారని తెలిపారు. ప్రస్తుతము ఉన్న స్టోర్ రూమ్ కూడా సరిపోక ఇబ్బంది పడుతున్నామని వైద్యాధికారిణి ఎంపీపీకి వివరించారు ఈ విషయమై ఎమ్మెల్యే తో చర్చించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని మోహిని సురేఖ తదితరులు పాల్గొన్నారు

## జగన్మోహిని అవతారంలో దర్శనమిచ్చిన గాంధీనగరం శ్రీ వెంకటేశ్వర స్వామి



అనకాపల్లి, మేజర్ న్యూస్:స్థానిక గాంధీనగరం అంజయ్య కాలనీ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ధనుర్మాస సందర్భంగా స్వామివారు జగన్మోహిని అవతారంలో శనివారం దర్శనమిచ్చారు. ధనుర్మాసంలో దశావతారాలు అలంకరిస్తారు.అందులో భాగంగా స్వామివారు జగన్మోహిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రేజేటి గోపలాచార్యులు (చక్రవర్తి) మాట్లాడుతూ జగన్మోహిని అవతారం ధ్రువ మూర్తికి అలంకరించడం ఈ ఆలయంలోనే జరుగుతుందన్నారు. ఎక్కడైనా ఉత్సవమూర్తులను మాత్రమే అలంకరిస్తారని చెప్పారు. ఈ జగన్మోహిని అవతారంలో వున్న స్వామి వారికి మహిళలు పసుపు కుంకుమలు ఇచ్చి వేడుకుంటారని తెలిపారు. ఈ అవతారం జనవరి ఒకటో తేదీ వరకు ఉంటుందని అన్నారు. జగన్మోహిని అవతారంలో ఉన్న స్వామివారిని దర్శించుకుని తరించాలని చక్రవర్తి తెలియజేశారు.

## అడుదాం ఆంధ్ర తో జగన్ రెడ్డి క్రీడా రాజకీయం

అనకాపల్లి, మేజర్ న్యూస్:ఆంధ్ర ప్రజలతో అన్ని రకాలుగా వైసీపీ ప్రభుత్వం ఆడుతుందని, ఇప్పుడు కొత్తగా ఆడుదాం ఆంధ్ర తో కొత్త రకం ఎన్నికల వ్యూహం కు దిగిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన మండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వంపై ఘాటుగా విమర్శలు చేసారు. స్థానిక రింగ్ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో నాగ జగదీష్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వం ఖర్చుతో పెడుతున్న కార్యక్రమాలు గడపగడపకు ప్రజల ముందుకు,జగనన్నకి చెబుదాం, బస్సుయాత్ర, ఆడదాం ఆంధ్ర అన్ని కార్యక్రమాలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయన్నారు. ఆటగాళ్లు లేక ఆడుదాం ఆంధ్ర ముగిసిపోయిందని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరోగ్యం వంతమైన క్రీడలను ఇచ్చి ఉంటే రాష్ట్రం నుంచి జాతీయ స్థాయిలో క్రీడాకారులు వచ్చి ఉండే వారని, అసలు ప్రభుత్వం విద్యార్థులు, యువతలో క్రీడాస్ఫూర్తిని నింపిందా? నాలుగున్నర సంవత్సరాలు పట్టించుకోకుండా ఇప్పుడు ఈ కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు తయారవుతారని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని నాగ జగదీశ్ వ్యాఖ్యానించారు. ఎన్నికలలో లబ్ది పొందడానికి ఎన్ని రకాలుగా ప్రజలను మోసం చెయ్యడానికి ఎత్తులు వేసినా జగన్ రెడ్డి ని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో శివన్నారాయణ, మల్ల కోట్ని రామకృష్ణ, దనాల విష్ణు చౌదరి, మారిశెట్టి శంకర్రావు, కుప్పిలి జగన్, బుద్ధ భువనేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బైజుస్ ట్యాబ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే అదిప్ రాజ్



పరవాడ డిసెంబర్ 30 మేజర్ న్యూస్:విద్య, వైద్య రంగానికి మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అని పెందుర్తి ఎమ్మెల్యే అదీ ప్ రాజ్ అన్నారు. శనివారం పరవాడ మండలంలో గల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు స్థానిక బాలుర పాఠశాలలో ఎమ్మెల్యే అదిప్ రాజ్, మండల ప్రజా ప్రతినిధులు ట్యాబులు పంపిణీ చేశారు .అనంతరం నూతనంగా ముద్రించిన వై.ఎస్ ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డ్ లు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ గారు మాట్లాడుతూ ఈ రోజు ప్రభుత్వ పాఠశాలల్లో వై.ఎస్ జగన్ ప్రవేశపెట్టిన ఉచిత ట్యాబ్ లు పంపిణీ ద్వారా డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టామని అని అన్నారు. పరవాడ మండలం లో ఉన్న 13 పాఠశాల లో 8 వ తరగతి చదువుతున్న 752 మంది విద్యార్థులు కు మొదటి విడత లో 300 శామ్సంగ్ ట్యాబ్ లు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. జగనన్న ప్రభుత్వం పేద విద్యార్థుల ఉన్నత చదువుల నిమిత్త%శీ% ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బైజుస్ కంటెంట్ లోడ్ చేయబడిన ఈ ట్యాబ్ విధానంతో ప్రతి విద్యార్థి సులభంగా పాఠ్యాంశాలను అర్థం చేసుకోవచ్చని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యా విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. అలాగే ఆరోగ్య శ్రీ లో మరో ముందడుగు వేస్తూ ఇక నుంచి ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే విధంగా పేదవాడికి ఆరోగ్యశ్రీని మరింత చేరువ చేస్తున్నాం అని, దేశంలో ఎక్కడా లేని విధంగా పేదవాడికి ఖరీదైన వైద్యం అందిస్తున్నాం అని అన్నారు. అలాగే మన పరవాడ మండలం లో మొదటి విడత లో భాగంగా 1258 ఆరోగ్య శ్రీ కార్డ్ లు రాగ, పరవాడ – 1 ? 832, భారణికం ? 426 కార్డులు ఇవ్వడం జరిగిందనీ అన్నారు. ఆరోగ్యశ్రీలో జరుగుతున్న మార్పులు విప్లవాత్మకమైన మార్పులురాష్ట్రంలో ఏ పేదవాడు కూడా వైద్యం కోసం అప్పుల పాలు కాకూడదని ముందు అడుగులు వేస్తున్నాం అని , పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ ఒక గొప్ప వరం కింద భావించి, ఆంధ్రప్రదేశ్ అంతా 4 కోట్ల 25 లక్షల మందికి ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేశాం అని,ఆరోగ్యశ్రీలో చికిత్సల సంఖ్యను పెంచుతూ ఈ యొక్క గొప్ప యొక్క గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీఈసీ సభ్యులు పైలా శ్రీనివాసరావు, ఎంపీపీ వెంకట పద్మలక్ష్మి, జడ్పిటిసి పైలా సన్యాసిరాజు,పరవాడ మండల వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జె సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పరవాడ మండల%శీ%లో గల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, వై.సి.పి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన కేఎన్ఆర్

గాజువాక,డిసెంబర్30,మేజర్ న్యూస్:దేశాభివృద్ధిలో మోదీ మార్క్ కు ప్రపంచ దేశాలు సైతం సెల్యూట్ చేస్తున్నాయని గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు.జీవీఎంసీ 64 వ వార్డు,గంగవరంలో వికసిత్ భారత్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర పథకాలను ప్రజలకు తెలియజెప్పడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం అన్నారు.రాష్ట్రంలో అమలవుతున్న పలు పథకాలకు కేంద్రం నిధులు ఇస్తుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పథకాలను ప్రజలకు చేరువ చేసి,సంక్షేమాన్ని ప్రతి గడపకు అందించిన ఘనత ప్రధాని మోదీదే నన్నారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తాము అందుకున్న పథకాలు,వాటి ఉపయోగాలను వివరించారు.కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ గుర్తింపు కార్డులను




పంపిణీ చేశారు.కార్యక్రమంలో నాయకులు పేర్ల అప్పారావు , గరికిన మాధవి,గూటూరు శంకరరావు,రోహిణి,కట్టా పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతమైన సిబ్బంది పనితీరు, మెరుగైన పోలీసింగ్ తో జిల్లాలో నేరాల తగ్గుదల

### - జిల్లా ఎస్పీ కె.వి.మురళి కృష్ణ




అనకాపల్లి రూరల్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్: ఈ ఏడాదిలో పోలీసు శాఖ సాధించిన ప్రగతి, పోలీసులు చేధించిన కేసుల వివరాలను వెల్లడించేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె.వి.మురళీకృష్ణ శనివారం వార్షిక మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా పోలీసులు పాఠశాల, కళాశాల విద్యార్థులకు మొబైల్ ప్రచార రథం ద్వారా మహిళా చట్టాలు, పోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ తదితర అంశాలపై వీడియోలు ప్రదర్శించి అవగాహన కల్పిస్తూ, మాదక ద్రవ్యాల వలన జరిగే దుష్పరిణామాలు గూర్చి, సైబర్ క్రైమ్స్ తదితర నేరాలపై యువతకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. మహిళలకు దిశా ఎస్ఓఎస్ యాప్ పట్ల అవగాహన కల్పించుటలో భాగంగా జిల్లాలో పలుసార్లు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి దిశా యాప్ ను డౌన్లోడు, రిజిస్ట్రేషనులు చేయించామన్నారు. ఈ యాప్ ద్వారా 1920 కాల్స్ రాగా, 13 కాల్స్ పై కేసులు నమోదు చేశామన్నారు. చాట్ బాట్/సీఈఐఅర్ ద్వారా పోయిన మొబైల్ ఫోనులను తిరిగి కనుగొనేందుకు ఫిర్యాదుదారులు పోలీసు స్టేషనుల చుట్టూ పదే పదే తిరగకుండా ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను రూపొందించి, రాష్ట్రంలో మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా నిలిచామన్నారు. రహదారి భద్రతా చర్యల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై కేసులు నమోదు, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై ఈ-చలానాలు విధించామన్నారు. పోలీస్ శాఖ చేపట్టిన భద్రతా చర్యల కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృతుల సంఖ్య ఈ ఏడాది తగ్గిందన్నారు.

పోలీసుశాఖలో మహిళ సంరక్షణ కార్యదర్శుల సేవలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, గ్రామ స్థాయిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై ముందస్తు సమాచార సేకరణ, అసాంఘిక కార్యకలాపాలపై సమాచార సేకరణకు వారి సేవలను వినియోగిస్తున్నామన్నారు. గంజాయి స్వాధీనం, అక్రమ రవాణాపై జిల్లా పోలీసులు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సంయుక్తంగా కృషి చేస్తున్నామన్నారు. అనకాపల్లి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా చేసే విధంగా గంజాయి అక్రమ రవాణా మార్గాలను అరికట్టేందుకు శాశ్వత చెక్ పోస్టు, డైనమిక్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి వాహన తనిఖీలు నిర్వహిస్తూ నిఘా కొనసాగించడం జరుగుతుందన్నారు. మాదకద్రవ్యాలకు బానిసలైన వారికి చికిత్స చేసేందుకు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి లో 15 బెడ్లను ఏర్పాటు చేశామని అన్నారు. నాటు సారా నిర్మూలనలో భాగంగా ఈ సంవత్సరం జిల్లా పోలీసులు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సంయుక్తంగా 632 కేసులు నమోదు చేసి 653 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. హత్యలు, లాభాపేక్ష హత్యలు, హత్యాయత్నాలు, తీవ్రమైన గాయాలు, సాధారణ గాయాలు, డ్రంకెన్ డ్రైవ్, ఇతర పెట్టీ కేసులు, సైబరు నేరాలుతదితర కేసులు నమోదు చేశామన్నారు. లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం చేస్తూ, నేరాల నివారణకు లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం ను ఉపయోగించామన్నారు. ప్రతి నెల మూడవ శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించడం, హోంగార్డుల సమస్యలను పరిష్కరించుట కొరకు దర్బార్ ఏర్పాటు చేయటం, పోలీస్ వెల్ఫేర్ కమిటీ మీటింగ్, ఉచిత మెడికల్ క్యాంపులు ఇలా అనేక కార్యక్రమాల ద్వారా పోలీసు సిబ్బంది యొక్క సంక్షేమానికి కృషి చేయడం జరిగిందని, పని ఒత్తిడితో సతమతమయ్యే పోలీసులకు విశ్రాంతి తీసుకునేందుకు, వ్యక్తిగత పనులు చేసుకునేందుకు కానిస్టేబుల్ నుండి ఇన్స్పెక్టర్ స్థాయి వరకు వీక్లీ ఆఫ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పిలు బి.విజయ భాస్కర్, పి సత్యనారాయణరావు, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పి కె.వి.సత్యనారాయణ, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఎస్.లక్ష్మణమూర్తి, ఐ.టి.కోర్ ఎస్పై ఎం.రఘువర్మ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తుమ్మపాలలో ఆడదాం ఆంధ్ర ఇది అందరి ఆట ప్రారంభించిన ఎంపిపి సూరిబాబు.

అనకాపల్లి రూరల్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్: మండలంలోని తుమ్మపాల మేజర్ పంచాయతీ సచివాలయం పరిధిలో గలవివి రమణ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలోని ఉన్న కోకో గ్రౌండ్లో ఆడదాం ఆంధ్ర ఇది అందరి ఆట కార్యక్రమంలో భాగంగా ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరు దిలీప్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు వారి చేతుల మీదుగా వాలీబాల్ గేమ్, లేడీస్ బ్యాట్మెంటన్ పోటీలను శనివారం ప్రారంభించారు. అనంతరం వారితో సరదాగా కాసేపు గేమ్స్ అడి వాళ్లలో నూతన ఉత్సాహం





నింపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, ఎంపీటీసీ పంచదార్ల కన్నారావు, పన్నీర్ వెంకటలక్ష్మి కొండలరావు, వైస్ సర్పంచ్ చిన్న, హై స్కూల్ కమిటీ చైర్మన్ గొంతిన శ్రీనివాసరావు, ఎంపీడీవో కే నరసింహారావు, డి కే ధర్మారావు, ఏసిడిపిఓ టీ శశికళ, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, క్రీడాకారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 19వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె

**- మండల కేంద్రంలో పిల్లల తల్లిదండ్రులతో అంగన్వాడీలు భారీ ర్యాలీ**
**- పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేత**



**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 19వరోజుకు చేరుకున్న నేపథ్యంలో శనివారం అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న పిల్లల తల్లిదండ్రులతో మండల కేంద్రంలో అంగన్వాడీ వర్కర్లు భారీర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడి వర్కర్లు పల్ల కృష్ణవేణి, రౌతు పద్మావతి, మూడడ్ల స్వాతిలు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయ డం పట్ల రాష్ట్రప్రభుత్వం తీవ్ర మైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సమ్మెప్రారంభమై 19 రోజులు కావస్తున్నా కనీసం అంగన్వాడీ ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టక పోవడం శోచనీయమ న్నారు. ఇప్పటి కైనా రాష్ట్రప్రభు త్వం మొండి వైఖరిని విడనాడి అంగన్వాడీలకు జీతాలుపెంచేం దుకు, గ్రాడ్యుటి చెల్లించేందుకు చర్య లు చేపట్టాలనికోరారు. ర్యాలీ అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వార పురెడ్డి జగదీష్‌కు వినతి పత్రమును అందజేశారు.

## గొట్టివలస టీం మండల స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

**- గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కరరావు వెల్లడి**
**- గ్రామస్థాయి నుంచి మండలస్థాయికి ఎంపిక**



**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** గ్రామస్థాయిలో నిర్వ హించిన' ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీల్లో భాగంగా నిర్వ హించిన క్రికెట్ పోటీల్లో గొట్టివల సటీము మండల స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయింది. ఈమేరకు గొట్టి వలస సచివాలయం పరిధిలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర ఆటలు పోటీల్లో భాగంగా గొట్టివలస, మరుపెంట గ్రామాలకు చెందిన క్రీడాకారులు క్రికెట్ పోటీల్లో పాల్గొ న్నారు. క్రికెట్ పోటీల్లో గ్రామస్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన టీము మండల స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైందని గొట్టివలస గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరు పతి భాస్కరరావు, టీంలీడర్ గంట రామినాయుడులు తెలిపారు. అదేవిధముగా గ్రామ స్థాయిలో ప్రస్తుతం నిర్వహించి న ఆడుదాంఆంధ్ర క్రీడాపోటీ లలో ఎంపికైన వారు మండల స్థాయిలో నిర్వహించే ఆటల పోటీల్లో పాల్గొనడం జరుగు తుందని మండలపరిషత్ అభివృద్ధి జి పైడితల్లి తెలిపారు.

## జన్ మాన్ సర్వేపూర్తికి చర్యలు

**- ఎంపీడీవో పైడితల్లి వెల్లడి**
**- పథకాలకు సంబంధించిన కార్డులు పంపిణీ**



**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి జన్ మాన్ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని మండల పరిషత్తు అభివృద్ధి అధికారిని జి పైడి తల్లి గ్రామపంచాయతీ కార్యద ర్శులకు సూచించారు. మండలంలోని చినగుడబ పంచా యతీ పరిధిలోని గదబవలస గ్రామంలో శనివారం జన్ మాన్ కార్యక్రమంలో భాగంగా కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లా డుతూ మండలంలోని రాయిందొరవలస, సీమల వాని వలస, గదభవలస గ్రామా లకు సంబంధించి81 పిఎం జన్ మాన్ కార్డులు మంజూరు అయ్యాయ న్నా రు. ఈ కార్యక్ర మంలో భాగంగా పక్కా గృహాలులేని గిరిజనులకు పక్కాగృహాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి రెండు లక్షల 40 వేల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పూర్తి స్థాయిలో సర్వే చేసి అర్హులై, గృహాలు లేని అందరి జాబితా తయారు చేయాల ని పేర్కొన్నారు. జన్ మాన్ కార్యక్రమం క్రింద అందరికీ గృహాలు మంజూరు చేసే అవకాశం ఉందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచా యతీ కార్యద ర్శులు పువ్వల శిరీష తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలోకి చేరికలు



**వి మాడుగుల, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం పోతన పూడి అగ్రహారం, గొటివాడ అగ్రహారం గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం పోతనపూడి అగ్రహారం గ్రామంలో 15 వైసిపి కుటుంబాలు టీడీపీలో చేరాయి. అలాగే గోటివాడ అగ్రహారం గ్రామంలో 10మంది వైసిపి నుండి టీడీపీ పార్టీలో చేరారు. అలాగే వీరవిల్లి అగ్రహారం గ్రామం నుంచి వైసిపి ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడానికి అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పది ఫలితాలు..లక్ష్యం శతశాతం

**- కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలి**
**- ప్రతివిద్యార్థి ఉత్తీర్ణులు కావాలి**



**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని,అదేవిధంగా ప్రతి విద్యార్థి మొదటి తరగతిలో ఉత్తీర్ణులు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ ప్రేమ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో ని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం ఈ సందర్భంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సంబంధించి ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూరానున్న పదవ తరగతి పరీక్షల్లో శతశాతం ఫలితాలు లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించాల న్నారు. శతశాతం లక్ష్యంగా పనిచేయాలని, ఇందుకు ప్రత్యే క కార్యాచరణ నిర్వహణపై ప్రధానోపాధ్యాయులు కచ్చిత మైన అవగాహన, శ్రద్దవహిం చాలని స్పష్టంచేశారు. ప్రతి ఉపాధ్యాయునికి,విద్యార్థికి కార్యాచరణ ప్రణాళిక తెలి యాలని అన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణతపై,అదేవిధంగా వెనుక బడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఉపా ధ్యాయులు విద్యార్థుల సందే హాలను నివృత్తి చేయడంతో పాటు మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యా యులు తమ వంతు కృషిచే యాలని కోరారు. శతశాతం ఫలితాలు సాధనే ప్రతీఒక్కరికీ ధ్యేయం కావాలని పేర్కొ న్నారు. ఈపరిశీలనలో మండల విద్యాశాఖ అధికారి నగిరెడ్డి నాగభూషణరావు,గరుగుబిల్లి జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎస్ ఎల్ పాత్రుడు తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేసిన ఎంపీడీవో పైడితల్లి

**కార్డులు త్వరితగతిన పంపిణీ చేయాలి**



**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధిం చి ప్రభుత్వం నూతన ఫీచర్స్ తో విడుదల చేసిన ఆరోగ్యశ్రీ కార్డులను త్వరగతిన పంపిణీ చేయాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని గిరడపల్లి పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలో ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచుతూ మంజూ రు చేసిన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లా డుతూ ఇంతవరకు ఐదులక్షల రూపాయలు వరకు ఉన్న ఆరోగ్యశ్రీపథకంను 25లక్షల రూపాయలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెంచ డం పెంచడం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన ఈకార్డుల ను పంపిణీ చేయాల్సి ఉందని గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావుకు సూచించారు. ఆరోగ్యశ్రీ పథకంలో 25 లక్షల రూపా యల వరకు ఉచిత వైద్యం చేయించు కోవచ్చని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు తిరుపతి భాస్కరరావు,కేతిరెడ్డి భార్గవరావు,సచివాలయ సిబ్బంది గంట జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యాబోధన అందించాలి

**- డీఈవో ప్రేమ్ కుమార్**



**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన నాణ్యమైన విద్యా బోధనను అందించాలని పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ ప్రేమ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస,దళాయి వలస గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశా లల పనితీరును శనివారం పరి శీలించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పలుప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. చదువులో ముందంజలో ఉన్న విద్యార్థులకు చిరుకానుకను డీఈఓ ప్రేమ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా మధ్యా హ్న భోజన పథకం అమలును పరిశీలించా రు. మెనూప్రకారం సక్రమంగా భోజనం అందిస్తు న్నది, లేనిది వండిన వంటకాల ను పరిశీలించారు. విద్యార్థు లకు భోజనంపెట్టే ముందు నాణ్యతను,రుచిని పరిశీలించి తగు జాగ్రత్తలు పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరిసరాలు, వ్యక్తిగత పరి శుభ్రతపై అవగాహన కల్పించాల న్నారు. విద్యార్థులను ఉన్న తంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నగిరెడ్డి నాగభూషణరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏగేటి శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ

**- కార్డులు పంపిణీ చేసిన వాలంటీర్లు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోడాక్టర్ వైయ స్సార్ ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి ప్రభుత్వం నూతన ఫీచర్స్ తో విడుదల చేసిన ఆరోగ్యశ్రీ కార్డులను వాలం టీర్లు, ఆశావర్కర్లు, పంపిణీ చేశారు. ఇంతవరకు ఐదులక్షల రూపాయలు వరకు ఉన్న ఆరోగ్యశ్రీ పథకంను 25 లక్షల రూపాయలకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెంచ డం పెంచడం జరిగింది. ప్రస్తుతం కొత్తగా వచ్చిన ఆరోగ్యశ్రీ కార్డులను మండల పరిషత్ అభివృ ద్ధి కార్యాలయం అధికారులు గ్రామ సచి వాలయ కార్యాలయాలకు పంపిణీ చేశారు. ఈ మేరకు ఆరోగ్యశ్రీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేయడం జరుగు తుందని వాలంటీర్లు ముడిలి శంక ర్రావు,ఆశావర్కర్ మరడాన గంగాభవానిలు తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకంలో 25లక్షల రూపాయలవరకు ఉచిత వైద్యంచేయించు కోవచ్చని పేర్కొన్నారు.

## తోటపల్లి కాలువల ద్వారా సాగు నీరు విడుదల చేయాలి

**- కురుపాం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి జగదీశ్వరి మండలటిడి పికన్వీనర్ మధులు డిమాండ్**
**- ఖడ్గవలస జంక్షన్లో రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టిన టిడిపి శ్రేణులు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** తోటపల్లి పాత రెగ్యులేటర్ పరిధిలోని కుడి, ఎడమ,కాలువల ఆధునీకరణ పేరుతో గడిచినకొద్ది సంవత్స రాల నుంచి సాగునీరు విడు దల చేయకుండా రైతులకు తీవ్ర నష్టాలకు గురిచేస్తున్న ఇరిగే షన్ అధికారుల తీరును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్లో రాస్తారోకోతోపాటు,నిరసన కార్యక్రమాన్ని నిర్వహించా రు.కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తోయక జగదీశ్వరి,మండల తెలుగుదేశంపార్టీ కన్వీనర్ అక్కేన మధుసూదనరావుల ఆధ్వర్యంలో నిరసన,రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతీపురం శ్రీకాకుళం ప్రధానరహదారి పరిధిలో ఇరువైపులా వాహనా లు బారులుతీరాయి. దీంతో ఆయా ప్రాంతాలు వెళ్లే ప్రయాణి కులు తీవ్రఇబ్బందులకు గుర య్యారు. అనంతరం జరిగిన సమావేశంలో టిడిపి ఇన్చార్జి జగదీశ్వరి మాట్లాడుతూ తోటపల్లి పాత కుడి,ఎడమ కాలువలకు తక్షణమే రబీ పంటలకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వానికి రైతులు బాధ పట్టదని ప్రాజెక్ట్ నిండా నీరు ఉన్నప్పటికి గతనాలుగు సంవ త్సరములుగా పంటలకునీరు ఇవ్వకుండా సముద్రంపాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆధునికీకరణ పేరుచెప్పి పనులు కూడా చేయకుండా రైతులను బాధ పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఆధుని కరణ పనులు చేస పరిస్థితిలో ఈ ప్రభుత్వము లేదని ఈసంవ త్సరం అయినా తక్షణమే రబీ పంటలకు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే రైతుల తో సమావేశం ఏర్పాటు చేసి పంటలకు నీరు విడుదల చేయని పక్షంలో తెలుగుదేశం పార్టీ తరపున రైతులతో ప్రాజెక్టు ముట్టడిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మధుసూదనరావు, బొంగు సురేష్ కుమార్, మ్రాపు పురు షోత్తమనాయుడు, పల్ల రాంబాబు, దేవకోటి వెంకట నాయుడు, పెద్దింటి పూర్ణచంద్రరావు, అంబ టి తవిటినాయుడు, కోట భరత్ కుమార్, డొంకాడ రామకృష్ణ, బొచ్చ జగదీష్, గుంట్రెడ్డి అప్పల నాయుడు తదితరులు పాల్గొ న్నారు.

## షటిల్ బ్యాట్మెంటన్ పోటీలకు రావివలస టీం ఎంపిక

**- గ్రామస్థాయి నుంచి మండలస్థాయికి ఎంపిక**
**- గ్రామ పంచాయతీ కార్యదర్శి శశిభూషణరావు వెల్లడి**



**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** గ్రామస్థాయిలో నిర్వ హించిన 'ఆడుదాం ఆంధ్ర' ఆట ల పోటీల్లో భాగంగా క్రికెట్ పోటీ ల్లో రావివలస టీము మండలస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయింది. ఈమే రకు రావివలస సచివాలయం పరిధిలో రావివలస, లఖనాపురం, నాగూరు, చిలకాము, తదితర గ్రామాలకు సంబంధిం చి రావివలసలో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను క్రీడాకారులకు నిర్వహించారు. ఈ మేరకు పోటీల్లో రావివలస టీము మండల స్థాయి షటిల్ బ్యాడ్మిం టన్ పోటీలకు ఎంపికైందని రావివలస గ్రామపంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణ రావు తెలిపారు. అదేవిధముగా గ్రామస్థాయిలో ప్రస్తుతం నిర్వ హించిన ఆడుదాంఆంధ్ర క్రీడా పోటీలలో ఎంపికైన వారు మండలస్థాయిలో నిర్వహించే ఆటల పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు.

## జనసేన క్రియాశీలక సభ్యుడి కుటుంబానికి రూ.40వేల ఆర్ధిక సాయం



**వి మాడుగుల, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం సాగరం పంచాయితీలో ఇటీవల మృతి చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు కొమర అచ్చంనాయుడు కుటుంబాన్ని మాడుగుల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త రాయపరెడ్డి కృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా సాగరం పంచాయతీ జనసేన నాయకులు పాము నాగరాజు ఆధ్వర్యంలో మాడుగుల మండల నాయకులు గర్రెడ్డి శివాజీ నేతృత్వంలో మాడుగుల నియోజకవర్గంలో జనసేన నాయకులు, జనసైనికులు వీర మహిళల సహకారంతో అచ్చంనాయుడు కుటుంబానికి 40వేల ఆర్థిక సహాయాన్ని రాయపురెడ్డి కృష్ణ చేతుల మీదుగా అందజేశారు. సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ అచ్చంనాయుడు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి రొబ్బ మహేష్, మాడుగుల మండల నాయకులు గర్రెడ్డి శివాజీ, రామకృష్ణ, ఈశ్వరరావు, హరి బాల, గుమ్మలా అప్పలనాయుడు, కుంచ అంజిబాబు, శ్రీను, గుమ్మడి సంతోష్, మజ్జి కృష్ణ, యాళ్ల ప్రసాదు పాల్గొన్నారు.

## మా గ్రామ అభివృద్ధి సిదిరివలన సాధ్యం

**వజ్రపుత్తూరు, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** మాది వజ్రపుత్తూరు మండలం గుల్లలపాడు గ్రామం. ఎన్నో ఏళ్లుగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోని ఒక మారుమూల కుగ్రామం మాది.. అటువంటి గ్రామానికి డాక్టర్. సీదిరి. అప్పలరాజు అనే నేను ఎమ్మెల్యేగా, మంత్రిగా, ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మా గ్రామం రూపురేఖలను సమూలంగా మార్చి వేయడం జరిగింది.. ఎమ్మెల్యేగా గెలిచిన రెండు నెలల్లోనే గత ప్రభుత్వ హయాంలో మూతబడిపోయిన పాఠశాలను పునః ప్రారంభించడం జరిగినది, మా గుల్లలపాడు కాలనీవాసులు నీటి ఎద్దడిని నివారించుట కొరకు పవర్ బోరును మంజూరు చేసి నీటి కష్టాలు తీర్చడం జరిగినది. మా గ్రామం పెద్ద వీధిలో సుమారు ఐదున్నర లక్షలతో సీసీ రోడ్డు వేయటం జరిగినది,. పల్లపు ప్రాంత రైతులు ముఖ్యంగా వరి పండించే రైతుల సౌకర్యార్థం రైతు భరోసా కేంద్రాన్ని మా గుల్లలపాడు గ్రామంలో నిర్మించడం జరిగినది. అంతేకాకుండా 1994లో అప్పటి స్వర్గీయ డాక్టర్. కణితి.శ్వనాథం గారు మంజూరు చేసిన మట్టి రోడ్డు స్థానంలో నేడు తారు రోడ్డు వేయటం జరిగినది.. వీటితోపాటు గడపగడపకు మన ప్రభుత్వం నిధుల నుండి మా గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు సిసి రోడ్ నిర్మాణం కొరకు లక్ష రూపాయలు మంజూరు చేయడం జరిగింది.. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిపించి మా గ్రామ రూపురేఖల్ని సమూలంగా మార్చి వేసి అభివృద్ధి పదం వైపు నడిపించిన మా ప్రియతమ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ మంత్రివర్యులు డాక్టర్ సీదిరి.అప్పలరాజు గారికి మా గుల్లలపాడు గ్రామ ప్రజలు తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాన. బాగా ది శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## అవంతి కళాశాలలో ఓటర్ నమోదుపై అవగాహన సదస్సు



**మాకవరపాలెం, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** స్థానిక అవంతి కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి.జయరాం మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత పాత్ర ఎనలేనిది మంచి నాయకులను ఎన్నుకోవడం ద్వారా దేశం అభివృద్ధి సాధించగలదన్నారు. అందుకుగాను 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన ఓటును విధిగా నమోదు చేయించుకొని ఎటువంటి తాయిలాలకు లంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. తహాశీల్దార్ ఎంవివి.ప్రసాదరావు మాట్లాడుతూ 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు తమ ఓటును ఏమైనా గుర్తింపు కార్డు(ఆధార్ కార్డు)తో ఫారం 6 దరఖాస్తు పూర్తి చేసి ఓటరు నమోదు అధికారికి దాఖలు చేయడం ద్వారా నమోదు చేయించుకోవచ్చునన్నారు. అదే విధంగా ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌రావు మాట్లాడుతూ ఇప్పటికి చాలా దేశాలలో రాచరిక పాలన నడుస్తుందని, కానీ మన దేశంలో ప్రజలే పాలకులుగా ఉంటారని, ఇందుకు గాను 18 ఏళ్లు నిండిన ప్రతీ పౌరుడు తన ఓటు నమోదు చేసుకొని ప్రజల కోసం పాటుపడే ప్రజాప్రతినిధిని ఎన్నుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆర్డీవో, తహాశీల్దార్ లను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, అధ్యాపకులు, ఏఓ డానియల్‌రాజు, 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తోటపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

**అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోనితోటపల్లి గ్రామంలో పవిత్ర నాగా వలి నదితీరమున వేంచేసి ఉన్నప్రముఖ పుణ్యక్షేత్రం, కలి యుగ ప్రత్యక్షదైవం, ఉత్తరాంధ్ర లోచినతిరుపతిగా పేరుగాంచిన శ్రీ వేంకటేశ్వర స్వామి, ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవెంక టేశ్వర స్వామి మరియు పద్మా వతి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. ముందుగా శ్రీ స్వామివారికి తలనీలాలు సమర్పించి తదుపరి పవిత్ర నాగావళి నదిలో స్నానమా చరించి శ్రీ స్వామివారికి అభిషే కములు పూజలు నిర్వహించా రు. శ్రీస్వామివారి దర్శనంకి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమమును ఏర్పాటు చేయడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహణా ధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం గంట శ్రీధర్ నాయు డు,పోలిరాజు ఆలయకమిటీ సభ్యులు మార్కొండ ఫకీరునా యుడు,వడ్డి మహేశ్వరరావు (మహేష్) పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం



**వి మాడుగుల, డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:** మాడుగుల మండల కేంద్రంలో ఉన్న రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ శానాపతి కొండలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి వాసుదేవరావు మాట్లాడుతూ ప్రభుత్వం వరికి మద్దతు ధర క్వింటాకు రూ.2183 ప్రకటించిందన్నారు. కావున రైతులు దళారుల బారిన పడి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి ఇచ్చి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యడ్ల కళావతి, ఆర్‌బికే చైర్మన్ కుక్కర శ్రీధర్, ఆర్‌బికె సిబ్బంది బి.జ్యోతి, టిఎంవి రేణుక పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకం

**- విశాఖ నగర మేయర్ హరివెంకట కుమారి**
**- ఘనంగా స్మార్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ**
**- సభ్యులకు డైరీలు,మిఠాయిలు పంపిణీ**

(**విశాఖపట్నం - డిసెంబర్ 31 మేజర్‌న్యూస్:**మానవ సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర చాలా కీలకమని విశాఖ నగర మేయర్ హరివెంకట కుమారి అన్నారు. శనివారం ఉదయం శిల్పారాం(జాతర)లో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత విలువలతో కూడిన పాత్రికేయుల సేవలు సమాజహితానికి తోడ్పడతాయని అన్నారు..ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా వ్యవహరిస్తూ, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టు వృత్తి ఎంతో గౌరవమైనదని అన్నారు.ఒక వైపు జర్నలిస్టులకు సంక్షేమం అందిస్తూనే మరో వైపు సమాజ సేవ కై కృషి చేస్తున్న ఎస్.సి.ఆర్.డబ్ల్యూ.ఏ సేవలు అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్ లో మంచి కార్యక్రమాలను నిర్వహించి సమాజ అభివృద్ధిలో అసోసియేషన్ సభ్యులు భాస్వామ్యులు కావాలని




సూచించారు.. అభివృద్ధిలో జర్నలిస్టు పాత్ర కీలకమైందని మెల్కొని ఆడారు. పిఎంపాలెం సీఐ రామకృష్ణ మాట్లాడుతూ సమాజానికి పాత్రికేయుల సేవలు ఎంతో అవసరమని,అలాగే సమాజ హితం కోసం జర్నలిస్టులు కీలకంగా వ్యవహరించాలన్నారు. విలేకరుల సంక్షేమం కోసం పనిచేస్తున్న స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలను అభినందించారు. నగరంలో క్రైమ్ రేట్ తగ్గించేందుకు వీలుగా బిల్డింగ్ ప్లాన్ తో పాటు ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా నిబంధన తీసుకురావాలని మేయర్కు విజ్ఞప్తి చేశారు.

సభకు అధ్యక్షత వహించిన స్మార్ట్ సిటీ రిపోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థకు అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ నిర్దిష్టమైన లక్ష్యంతో ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభించిన తమ సంస్థ ఎన్నో విజయాలు నమోదు చేస్తుందని తెలిపారు జర్నలిస్టుల సంక్షేమ సంక్షేమం సహా వృత్తి పరమైన కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు చెప్పారు. అసోసియేషన్ కోసం ప్రత్యేకంగా ఒక భవన నిర్మించే అంశం పరిశీలనలో ఉందన్నారు. ఈ ఏడాది విభిన్న కార్యక్రమాలతో జర్నలిస్టులకు భరోసాగా నిలుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన అ.సోసియేషన్ గౌరవ సలహాదారు ఎన్. నాగేశ్వరరావు మాట్లాడుతూ వృత్తిపరమైన అంశాలపై జర్నలిస్టులకు త్వరలో ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఏపీయూడబ్ల్యూజే నగర అధ్యక్షుడు ఆర్ రామచంద్రరావు మాట్లాడుతూ ఎస్ సి.ఆర్ డబ్ల్యు.ఏ. చేపడుతున్న జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలకు భవిష్యత్తులో యూనియన్ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో భాగంగామధురవాడ,పిలకవానిపాలెంకు చెందిన కూచిపూడి క్లాసికల్ డాన్సర్ఎస్.ఎస్.వి.అపర్ణచే ప్రదర్శించబడిన నృత్యం అందరిని అలరించింది..ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు డైరీలు, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నా

## అపూర్వ సమ్మేళనం....ఆత్మీయతల పరిమళం

- ఘనంగా వి.టి హై స్కూల్ మెగా ప్లాటినం జూబ్లీ వేడుకలు




**విశాఖపట్నం,డిసెంబర్ 30, మేజర్‌న్యూస్:**తాము చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేరుకున్నారు. తమ చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు పాదాభివందనాలు చేసారు. చిన్న పిల్లలుగా మారిపోయి తమ బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ, స్నేహితులతో సందడి చేశారు. సీతంపేట లోని వి. టి హై స్కూల్ దీనికి వేదికయ్యింది. పాఠశాల 77వ వార్షికోత్సవాన్ని శనివారం సాయంత్రం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ పి.ఎన్ రావు ని పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందుకున్నారు. ప్రత్యేక అతిథి ది హిందు పత్రిక బ్యూరో చీఫ్ సుమిత్ భట్ట మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అభివృద్ధికి తల్లి, గురువు ఎంతో ప్రధానమని విద్యాబుద్ధులు నేర్పి మంచి జీవితానికి బాటలు వేసిన పాఠశాలను అధ్యాపకులను మరువరాదని చెప్పారు. ప్రత్యేక అతిథి ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ టి. భవాని ప్రసాద్ మాట్లాడుతూ వి. టి స్కూల్ ప్రస్థానాన్ని సమాజ సేవగా తాను భావిస్తానని చెప్పారు. ఐదు దశాబ్దాల క్రితం ఇదే పాఠశాలలో తాను విద్యార్థిగా చదువుకోవడాన్ని గర్వకారణంగా భావిస్తున్నానని అన్నారు. పటిష్టమైన అత్యున్నత ప్రమాణాలతో కూడిన పాఠశాల విద్యను అందిస్తున్న వి.టి స్కూల్ యాజమాన్యాన్ని మనస్పూర్తిగా అభినందిస్తున్నట్లు చెప్పారు.పాఠశాల ప్రిన్సిపాల్ పి.ఎన్ రావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాల పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలు తమకు కొత్త శక్తిని అందిస్తున్నాయని చెప్పారు. పాఠశాల అభ్యున్నతికి కృషిచేసిన అధ్యాపకులు, విద్యార్థులు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.పాఠశాల కరస్పాండెంట్ రమణ రావు మాట్లాడుతూ దశాబ్ధాలుగా విద్యారంగంలో పోటీ తత్వం పెరిగి ఎన్నో పాఠశాలలు వచ్చినప్పటికీ అత్యున్నత ప్రమాణాలతో, విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ వి. టి హై స్కూల్ తన ప్రస్థానాన్ని విజయవంతంగా కొనసాగిస్తోందని చెప్పారు. పాఠశాల హెడ్ మిస్ట్రెస్ పి. లక్ష్మి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆంగ్లభాష నైపుణ్యాలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ నిపుణులైన, అంకిత భావం కలిగిన అధ్యాపక బృందంతో లక్షలాదిమంది విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ నీ వి.టి హైస్కూల్ అందించిందని చెప్పారు. అనంతరం పాఠశాలలో చదువుకుని అత్యున్నత స్థానంలో స్థిరపడిన పూర్వ విద్యార్థులను ఈ సందర్భంగా పాఠశాల తరపున సత్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

## ఘనంగా ప్రారంభమైన మాలతాంబ స్పోర్ట్స్ మీట



**మధురవాడ డిసెంబర్ 30 మేజర్ న్యూస్ :**కార్ షెడ్ కూడలి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం చేరువలో గల మాలతాంబ విద్యానికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్ సాంకేతిక కళాశాల మైదానంలో ఘనంగా ప్రారంభ మయ్యాయి.ఈనెల 30,31శనివారం,ఆదివారం 2రోజులు పాటు నిర్వహించే మాలతాంబ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ లో సుమారు 300మంది క్రీడాకారులు ఈపోటీలలో పాల్గొన్నారు. రన్నింగ్,క్రికెట్,త్రోబాల్,షాట్ పుట్,కోకో,రిలేరేస్, పిరమిడ్స్, యోగ ఆసనాలు,మార్షల్ ఆర్ట్స్,యుద్ధ కళలు,కల్చరల్ ఈవెంట్స్ అలరించాయి.ఈ కార్యక్రమానికి టి.ఎస్.ఆర్.ప్రసాద్,రిటైర్డ్ అడిషనల్ ఎస్.పి. సునీల్ మహంతి సీఈఓ ఎన్.ఐ.ఎఫ్.ఎస్. అధ్యక్షులు జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్. ఎ.గౌరీశంకర్ డిప్యూటీ డిఇఓ విశాఖపట్నం. శ్రీమతి మధుబట్,ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాంకేతిక విద్యాసంస్థలు.ముఖ్య అతిథులుగా పాల్గొని మాలతాంబ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. క్రీడల వలన శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరివర్తన వస్తుందని,రాష్ట్రస్థాయి జాతీయస్థాయి గుర్తింపుతో పాటు మంచి భవిష్యత్తు చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. పాఠశాల చైర్మన్,విశాఖ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సునీల్ మహంతి మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే ఆటల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని, నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు,మానసిక ఉల్లాసం వృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ బాలకృష్ణ, వి.హనుమంతరావు, పాఠశాల ప్రిన్సిపల్ ఏ.ఆదిమూర్తి, వైస్-ప్రిన్సిపాల్ బి శ్రీదేవి, ఫిజికల్ డైరెక్టర్ బి హరీష్, కరాటే కోచ్ సరస్వతి,పాఠశాల అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ ఈడిని ఘనంగా సన్మానించిన ఇంటక్ నాయకులు



గాజువాక, డిసెంబర్30 మేజర్ న్యూస్:విశాఖ స్టీల్ ప్లాంట్లో ఈడి (వర్క్స్) గా బాధ్యతలు నిర్వహిస్తూ ఈ నెలలో పదవి విరమణ చేయనున్న ఎన్వీ.స్వామిని స్టీల్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశే ఖర్ నేతృత్వంలో నాయకులు శనివారం కలిసి సత్కరించారు. కార్మిక సంక్షేమా నికి తీసుకున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ తరువాత ప్లాంట్ సంక్షేమం కోసం కృషి చేయాలని, ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే ఉండే విధం గా చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో నీరుకొండ రామ చంద్రరావు, కారు రమణ, కొణతాల శ్రీను, బి.నాగరాజు, పీవీ. నగేష్, గొందేశి ప్రభాకర్రెడ్డి, పి.పోతారెడ్డి, ఎస్ఏ. నాయుడు, బి.అప్పారావు, సుదర్శనం, బి.వరహా లబాబు, గంగవరం గోపి, బైరెడ్డి పాల్గొన్నారు.

## మట్టపల్లి. ఆనిష్, లలిత గార్ల సహకారంతో, ప్రభుత్వవిక్టోరియా ఆసుపత్రిలో భోజనాలు పంపిణీ.

విశాఖపట్నం,డిసెంబర్ 30, మేజర్‌న్యూస్ ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో వారం రోజుల నుంచి పేషంట్ల సహాయకులకు మట్టపల్లి. అనిష్, లలిత గార్ల సహకారంతో, శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో భోజనాలను పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అక్కడ భోజనాలు అవసరం చాలా ఉందని గుర్తించి, వివేకానంద సంస్థ వారి ద్వారా భోజనాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ, దాతలు ముందుకు వచ్చి, దూర ప్రాంతాల నుండి వస్తున్న ఈ పేషంట్ల సహాయకులకు భోజనాలు అందించడానికి సహాయ, సహకారాలు అందించాలని ఆయన కోరారు.



# నగరాభివృద్ధే ప్రధాన లక్ష్యం



విశాఖపట్నం,డిసెంబర్ 30, మేజర్‌న్యూస్ విశాఖ నగరాభివృద్ధే ప్రధాన లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె 3వ జోన్ 19, 20 వార్డులలోని పలు అభివృద్ధి పనులకు పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి సత్యనారాయణ, 20 వ వార్డు కార్పొరేటర్ నెక్కల్ల లక్ష్మి లతో కలిసి శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖనగరాభివృద్ధే ప్రధాన లక్ష్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ సుందర నగరంగా తీర్చిదిద్దబడుతుందని, ఇప్పటికే ప్రతి వార్డులలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమైనదని ఆమె తెలిపారు. శనివారం 19వ వార్డు పెదజాలారిపేట బాబూజీ నగర్ లో సుమారు రూ.49.00 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, కురుపాం జంక్షన్ నుండి రాయల్ అపార్ట్మెంట్ వరకు సుమారు రూ.93.30 లక్షలతో తారు రోడ్ నిర్మాణానికి, 20వ వార్డు మెంటల్ హాస్పిటల్ రోడ్డు వద్ద సుమారు రూ.49.65 లక్షలతో ప్రహరీ నిర్మాణానికి, ఎంవిపి కాలనీ బృందావనం పార్కులో సుమారు రూ.95.00 లక్షల వ్యయంతో మౌలిక వసతుల నిర్మాణానికి శంకుస్థాపన చేయడమైనదన్నారు. అలాగే ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు వైయస్సార్ ప్రభుత్వం అందిస్తుందని మేయరు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.112.85 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

విశాఖపట్నం,డిసెంబర్ 30, మేజర్‌న్యూస్- నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె ఐదవ జోన్ 49వ వార్డు పరిధిలోని మురళి నగర్,అయ్యప్ప నగర్, పట్టాభి రెడ్డి గార్డెన్స్, ఏ ఎస్ ఆర్ నగర్, అజయ్ కలాం నగర్, మాణిక్యమాంబ కాలనీ, నెహ్రూ నగర్ తదితర ప్రాంతాలలో సుమారు రూ.112.85 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, వార్డ్ కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లూ శంకర్రావు తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించడం జరుగుతుందని అందులో భాగంగా 49 వ వార్డు పరిధిలోని సుమారు 1.13 కోట్ల రూపాయలు వెచ్చించి సుదర్శన్ పార్కు , ప్రశాంతి పార్కులలో కాంపౌండ్ వాల్ మరమ్మతులు, ఆకర్షణమైన బొమ్మలు, సేదదీరేందుకు బెంచీలు, పిల్లల ఆట వస్తువులు, అవుట్ డోర్ ఫిట్నెస్ ఎక్విప్మెంట్లు ఇతర ప్రాంతాలలో సిసి రోడ్లు, సిసి కాలువలు, ఆర్ సి సి డ్రైన్



లు లాంటి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేయడంతో పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయం సిబ్బంది, వైయస్సార్ సిపి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనుల నిర్వహణ మనందరి బాధ్యత

**- జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ**




విశాఖపట్నం,డిసెంబర్ 30, మేజర్‌న్యూస్: విశాఖ నగరంలో ప్రజలు ఆరోగ్యకరంగా జీవించడానికి పారిశుధ్య నిర్వహణ ప్రధాన కారణమని, పారిశుధ్య కార్మికులు సమ్మెలో పాల్గొన్నందున పారిశుధ్య నిర్వహణ పనుల అంతరాయానికి నగర ప్రజలందరూ తమ వంతు బాధ్యతతో సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ శనివారం పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు గత కొన్ని రోజులుగా సమ్మెలో పాల్గొన్నందున విశాఖ నగరంలో పారిశుధ్య నిర్వహణ పనులకు అంతరాయం కలుగుతుందని, ఈ సమస్యకు రాష్ట్రస్థాయిలో పరిష్కార మార్గాలు జరుగుతున్నాయని, సమ్మె కాలంలో ప్రత్యామ్నాయంగా జీవీఎంసీ అన్ని జోన్ల నందు ప్రైవేటు వాహనాలు, కార్మికుల ద్వారా తాత్కాలిక పద్ధతిన పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టి, నగర మేయర్ తో సహా జీవీఎంసీ యంత్రాంగమంతా పారిశుధ్య పనుల్లో పాల్గొన్నదని కమిషనర్ తెలిపారు. జీవీఎంసీ పారిశుధ్య పనుల నిర్వహణకై శాశ్వత పారిశుధ్య కార్మికుల ద్వారా మరియు సమ్మె కాలానికి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ వాహనాలు, కార్మికుల ద్వారా చేపట్టిన విధులను అడ్డుకుంటూ సమ్మెలో పాల్గొన్న పారిశుధ్య కార్మికులు విధులకు ఆటంకం కలిగిస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రైవేటు పద్ధతిన విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికుల విధులకు ఆటంకం కలిగించవద్దని, సమ్మె చేస్తున్న కార్మికులను అడ్డుకుంటూ, వెంటనే సమ్మెకు స్వస్తి చెప్తూ విధుల్లో పాల్గొనేలా.., నివాసిత సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ - ప్రైవేటు సంస్థలు, వార్డు సభ్యులు, మరీ ముఖ్యంగా నగర ప్రజలు నగరం అపరిశుభ్రతకు గురవుతుందని, తద్వారా వ్యాధులు ప్రబలి ప్రజల ఆరోగ్యానికి భంగం వాటిల్లుతుందని, వారికి వారిస్తూ అవగాహన పరచాలని కమిషనర్ పేర్కొన్నారు.విశాఖ నగరం పరిశుభ్ర నగరంగా జాతీయస్థాయిలో ప్రతి సంవత్సరం ముందడుగు వేస్తూ దేశంలోనే గుర్తింపు పొందుతుందన్నందున, మరింత పరిశుభ్రంగా మన నగరాన్ని తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు ఈ పారిశుధ్య పనుల అంతరాయానికి సహకరిస్తూ.., ప్రతి ఇంట్లో, వాణిజ్య సముదాయాల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో, వీధులలో, గెడ్డలలో, కాలువలలో, రోడ్లపై, ఫుట్పాత్ లపై పడవేయకుండా మీకు సమీపంలో ఉన్న డస్ట్ బిన్ లో మాత్రమే వేయాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విశాఖ నగరం పరిశుభ్రతే ప్రాధాన్యంగా నిత్యం విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులు నగరం అపరిశుభ్రతకు గురికాకుండా, ప్రజల ఆరోగ్యానికి భంగం వాటిల్లకుండా నగర పౌరులుగా బాధ్యత వహిస్తూ సమ్మెను విరమించి చిత్తశుద్ధితో వెంటనే విధుల్లో పాల్గొనాలని పారిశుధ్య కార్మికులను కమిషనర్ కోరారు.

# దివిస్ ఆధ్వర్యంలో బాలబాలికలకు ఉచిత వైద్య శిబిరం

భీమునిపట్నం రూరల్, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ : మండలం లోని చిప్పాడ దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం మండలంలోని గుడివాడ పంచాయతీ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ చిల్లా జమునమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో భోగాపురం మండలం పోలిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తిరుపతి స్వామి 90 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు, ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతి స్వామి మాట్లాడుతూ ప్రస్తుతం చాలా వ్యాధులు ప్రబులుతున్నాయని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు విద్యార్థులకు సూచించారు అంతేకాకుండా వ్యాధులు యొక్క లక్షణాలను గురించి వ్యాధులు ఉన్నప్పుడు చేయకూడని పనులు గురించి చెప్పారు స్కూల్ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమాకు మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలిపల్లి ఆసుపత్రి సిబ్బంది, దివిస్ సి. ఎస్. ఆర్. మేనేజర్ డి. సురేష్ కుమార్ ప్రతినిధులు ఏ శ్రీనివాస్, పి శేఖర్ బాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంతి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ



**గాజువాక,డిసెంబర్ 30 మేరన్యూస్:** బాబు జగజీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహం ,పెదగంట్యాడ జంక్షన్ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి , గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహాలను ఆవిష్కరించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సభాధ్యక్షుడు గంట్యాడ గురుమూర్తి, స్వాగతం ఉపన్యాసకులు మారేడుపూడి పరదేశి, ఆధ్వర్యంలో జరిగిన సభలో వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ దేశ ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపొందించి దానినీ పార్లమెంట్లో అమలుపరిచిన బాబు జగ్జీవన్ రామ్ వీరిద్దరూ కూడా దళిత బడుగు బలహీన వర్గాలకు రెండు కళ్ళు లాంటి వారిని వీరి చేసిన రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు ఈరోజు దేశ ప్రజలందరూ కూడా లభ్య పొందుతున్నారన్నారు.ఒక అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే దానిని బాబు జగజీవన్ రామ్ రిజర్వేషన్లు అమ్ములు పరిచి బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ విగ్రహాలు నా చేతుల మీద గా ఆవిష్కరించడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు . గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలు గత 23 సంవత్సరాలు నుంచి బాబు జగ్జీవన్ రావ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు అనేక ధర్నాలు ఆ ఉద్యమాల ద్వారా ఈరోజు ఆ యొక్క విగ్రహాలను సుబ్బారెడ్డి, నా చేతుల మీదగా ఆవిష్కరణ చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పెదగంట్యాడ దళిత సంఘాల అందరూ కూడా ఆనంద ఉత్సవాల్లో జరుపుకున్నారు. అనంతరం గాజువాక ఎమ్మెల్యే తిప్పలు నాగిరెడ్డి చేతుల మీదుగా 300 మంది నిరుపేద మహిళలకు చీరలకు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య , విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలా గురువులు, గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జ్ తిప్పల దేవన రెడ్డి, గాజువాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉరుకూటి చందు, వార్డ్ కార్పొరేటర్లు తిప్పల వంశీ రెడ్డి, పులి ఝాన్సీ లక్ష్మీబాయి, దల్లి గోవిందరెడ్డి, మంత్రి రాజశేఖర్, ములకలపల్లి అన్వేష్, గంట్యాడ పైడిరాజు, గంట్యాడ గోవిందరాజు, ఎస్ రాజారావు, కొప్పులు వెంకట్రావు, వై మస్తానప్ప, మాటూరు శ్రీనివాసరావు , పల్లా చిన్న తల్లి , గంగులూరి రోజా రాణి, ములకలపల్లి వెంకటేష్, గొందేసి మహేశ్వర్ రెడ్డి, గొందేసి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి ) కంచర్ల శ్రీదేవి, పులి రమణారెడ్డి, పెద్దాడ సోమినాయుడు, కాకినాడ పెంటారావు, టేకటి శ్రీను, మారిటిపూడి రాములు, ఎలబిలి వెంకటరమణ , గంట్యాడ పైడికొండ, పెద్దాడ రాములు, పెద్దాడ కనకరాజు, వంగలపూడి శీను, కాకినాడ అప్పలరాజు, దేవుపల్లి సంపూర్ణం, గంట్యాడ కుమార్, ములకలపల్లి ప్రకాష్ , అనపర్తి వెంకటరమణ, కాకినాడ అప్పారావు , ములకలపల్లి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## డైట్ లో జరిగే రెండు రోజులు శిక్షణ కార్యక్రమం ముగింపు




**భీమునిపట్నం, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** చిన్నారులకు నేర్పేవిద్యాబుద్ధులు వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని డైట్ ప్రిన్సిపాల్ ఎల్ సుధాకర్ అన్నారు. జీవీఎంసీ బాల్యం పాఠశాలల ఉపాధ్యాయులకు డైట్ లో జరిగిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీల వలె పూర్వ ప్రాథమిక తరగతులను జీవిఎంసీ పరిధిలో బాల్యం పాఠశాలల పేరున బోధిస్తున్న ఉపాధ్యాయులందరూ పసిపిల్లల మనస్తత్వాన్ని తెలుసుకుంటూ వారి శారీరక మానసిక భావోద్వేగా ఎదుగుదలకు తగిన విధంగా బోధన చేస్తూ పిల్లలను ఆకర్షించాలని రెండు రోజుల్లో నేర్చుకున్న అంశాలు ఆటపాటలతో విద్యార్థులకు నేర్పించాలని అన్నారు. ట్రైనింగ్ కోఆర్డినేటర్ సీనియర్ అద్యాపకులు గొట్టేటి రవి మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి బాల్యంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు శాస్త్రీయ శిక్షణ నేడు పొంది ఉన్నారని, రాబోయే రోజుల్లో ఆరు రోజుల ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించే ప్రణాళిక రూపొందిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారిని ఈ విషయంలో పూర్తి సహకారం అందించారని అన్నారు. గురువారం, శుక్రవారం రెండు రోజులపాటు డైట్లో జరిగిన శిక్షణను అధ్యాపకులు సోమయాజులు, హరిణి, మహాలక్ష్మి లతోపాటు వ్రతం స్వచ్ఛంద సంస్థకు చెందిన లలిత హర్షిని లు రిసోర్స్ పర్సన్ లుగా వ్యవహరించి కృత్యాధార పద్ధతులలో బోధన చేశారు మొదటిరోజు జిల్లా విద్యాశాఖ అధికారిని ఎల్. చంద్రకళ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ విద్యార్థుల శ్రేయస్సు భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని పసివయసులోనే వారిని మంచి మార్గంలో నేర్పడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఏ గౌరీ శంకర్రావు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.38 బాల్యం కేంద్రాలకు చెందిన టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా విక్రమ్ అంబాలాల్ సారా బాయి వర్ధంతి



**భీమునిపట్నం, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** ఒకటవ వార్డు జి.వి యం.సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట నందు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో భారత అంతరిక్ష పరిశోధన వ్యవస్థకు ఆధ్యుడు విక్రమ్ అంబాలాల్ సారాభాయ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. 1957లో రష్యా మొట్టమొదటి సాటిలైట్ అయిన స్పుత్నిక్ ను ప్రయోగించినప్పుడు భారత భవిష్యత్తు అవసరాలకు శాటిలైట్ల అవసరం గురించి ఎంతో విషయ సేకరణ చేయటమే కాకుండా ఆ శాటిలైట్ల ఆవశ్యకతను అప్పటి ప్రధానమంత్రి అయిన నెహ్రూ కు వివరించి ఆయనను ఒప్పించారు సారాభాయ్. ఆ తర్వాత 1962లో భారత అణు శక్తి వ్యవస్థ పితామహుడైన హోమియో బాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ ను ఆయననుఏర్పాటు చేశారు. తదనంతరం ఆయన ఆదర్శాలకు అనుగుణంగా ఇస్రో ఎన్నో విజయాలను సాధించి భారత దేశ ఖ్యాతిని ఇనుమడింప చేసింది.భారత అంతరిక్షరంగా పితామహుడుగా కీర్తి గడించిన సారాభాయ్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను 1962లో శాంతి స్వరూప్ భట్నాకర్ అవార్డుతో, 1966 లో పద్మభూషణ్ అవార్డుతో సత్కరించింది.సహజ వనరుల వివరాలు సేకరించే పరిజ్ఞానాన్ని రూపొందించడం , అవసరమైన సాధనాలను ఏర్పాటు చేసుకోవడం అనేవి ఆయన వ్యూహం లో భాగంగా ఉండేవని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, పిన్నింటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.